

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 19 | నవంబర్ | 2025 | పేజీలు : 21





జిల్లాలోని వనరులను

## సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పర్యవేక్షణ ఉండాలి

విద్యా హబ్ గా భూపాలపల్లి అభివృద్ధి చెందుతుంది

పార్లమెంటు సభ్యురాలు దిశా చైర్మన్ కడియం కావ్య

5 లో



## తెలంగాణలో రాక్షస రాజ్యం

రైతులను ఆరి గోస పెడుతున్నారు... వరి పండించే రైతులకు ఉరి

మక్కలు, పత్తి సాగు చేసే రైతులకు పురుగుల మందే శరణ్యం అన్నట్లుగా ఉంది

85 లక్షల మెట్రిక్ వడ్లు కొంటామని చెప్పి ఐదు ఆరు లక్షలకే పరిమితం చేశారు

పోయిన యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి... బోనస్ లేదు, పంటల బీమా లేదు

పత్తి రైతుల గురించి కాంగ్రెస్ ఎంపిలు కేంద్రాన్ని ప్రశ్నించరు బిజేపి ఎంపిలు కేంద్రాన్ని అడగరు

అన్ని రకాల రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

రైతులకు బీఆర్ ఎస్ పార్టీ అండా: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 18 , మేజర్ న్యూస్: తెలంగాణలో రామ రాజ్యం పోయి రాక్షస రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మంగళవారం శాసన మండలి ప్రతిపక్ష నేత , ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి

మిగతా 2లో..



## వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

జాతీయస్థాయిలో విరాజిల్లిన వరంగల్ జిల్లా ఖ్యాతి

దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు ప్రథమ స్థానం

న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ డా.సత్య శారద

6 లో

హిడ్మా ఎన్‌కౌంటర్

## బూటకం



ఎన్‌కౌంటర్ పై న్యాయవిచారణ జరిపించాలి: చాడ

2లో..



కోర్టు ఆదేశాలు బేఖాతర్ చేసిన ఆర్డీఓ పై

## న్యాయమూర్తి సీరియస్

ఆర్డిఓ కార్యాలయాన్ని జప్తు చేయించిన కోర్టు

దంతాలపల్లి, నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రైతులు సాదు ధర్మారెడ్డి, కోరిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కోరిపెల్లి వెంకన్న తమ వ్యవసాయ భూముల గుండా ఎస్సారెస్పీ కాల్వ పోయినందుకు తగిన నష్టపరిహారం అందలేదని 2000 సంవత్సరం నుంచే న్యాయపరమైన పోరాటం

మిగతా 2లో..

## డ్రగ్స్ మహమ్మారి, ర్యాగింగ్ జోలికి పోవద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, నవంబర్ 18 ,మేజర్ న్యూస్ సూర్య: యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. ఈ ఏడాది వరంగల్ మెడికల్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన యం. బి. బి.ఎస్ మొదటి

మిగతా 2లో..



# డ్రగ్స్ మహమ్మారి, ర్యాగింగ్ జోలికి పోవద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




మొదటి పేజీ తరువాయి..

సంవత్సరం విద్యార్థులకు వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంతో పాటు దేశం నలుమూలల నుండి వరంగల్ నగరంలో వైద్య విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులకు వరంగల్ నగరం సాదరంగా ఆహ్వానం పలుకుతుందన్నారు. సీపీ ముందుగా ర్యాగింగ్ అంశం పై మాట్లాడుతూ కళాశాలలో జూనియర్, సీనియర్ల మధ్య స్నేహ పూర్వకమైన ఉండాలని, జూనియర్లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకులుగా నిలిచి, జూనియర్ విద్యార్థుల విద్యాభివృద్ధిలో సహకారం అందించుకోవాలని అన్నారు. ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడితే చట్టం తనపని తాను చేసుకుంటు పోతుందని ముఖ్యంగా ర్యాగింగ్ కు పాల్పడితే ఆరు నెల నుండి జీవిత కాలం జైలుశిక్ష పడవచ్చని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి చర్యలకు పాల్పడితే విద్యార్థులపై నమోదయ్యే కేసుల కారణంగా భవిష్యత్తులో ఎన్నో సమస్యలు ఎదురుకావడంతో పాటు మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేరని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఇదే సమయంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వీటి వినియోగం వలన విద్యార్థులు తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థిక పరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే కాలేజీ యాజమాన్యంకు గాని లేదా స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యం ఉంచడం జరుగుతుందని సీపీ తెలిపారు. సైబర్ నేరాలపై సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేరగాళ్లు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం ఉండాలని తెలిపారు. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానంగా గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం ర్యాగింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సీపీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ ఏ. ఎస్పీ శుభం నాగ్, నార్కోటిక్, సైబర్ విభాగాలకు చెందిన డి.ఎస్పీలు, రమేష్, గిరికుమార్, కె. యం. సి ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి, యం. జి. యం సూపరింటెండెంట్ డా. హరిచంద్ర రెడ్డి, మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్ బూటకం

## ఎన్‌కౌంటర్ పై న్యాయవిచారణ జరిపించాలి: చాడ

భీమదేవరపల్లి, నవంబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్కౌంట్పు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో హిడ్మా, అతని భార్య రాజక్కతో పాటు మరో ఐదుగురిని ఎన్కౌంటర్లో చంపడం బూటకపు చర్యగా ఆయన విమర్శించారు. మావోయిస్టులపై కేంద్రం అవలంబిస్తున్న ధోరణి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చాడ మండిపడ్డారు. లొంగిపోండి లేదా ఎన్కౌంటర్ చేస్తాం అనే తీరుతో కేంద్రం వ్యవహరిస్తుంది. ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత దురదృష్టకరమైన పరిణామం అని వ్యాఖ్యానించారు. హిడ్మా ఎన్కౌంట్పు స్వతంత్ర న్యాయవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై న్యాయవ్యవస్థ స్వయంగా సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టాలని కోరారు.

# తెలంగాణ లో రాక్షస రాజ్యం

మొదటి పేజీ తరువాయి..

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ను హరీష్ రావు సందర్శించి కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి సాగు నీరు అందక కరెంట్ కోరతలతో అరిగోస పడుతున్నారని తెలిపారు. నేడు రైతుల పరిస్థితి వరి పండించే రైతులకు ఉరి మక్కలు, పత్తి సాగు చేసే రైతులకు పురుగుల మందే శరణ్యం అన్నట్లుగా ఉందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో కొన్న వడ్లు కేవలం ఐదు , ఆరులక్షల మెట్రిక్ టన్నుల వడ్లు మాత్రమే నన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పి ఐదు ఆరు లక్షలకే పరిమితం చేశారని పేర్కొన్నారు. కొన్న వాటికి కూడా బిల్లు లు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. మాటల్లో 24 గంటల్లో బోనస్ ఇస్తామని చెప్పారని కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని



తెలిపారు. పోయిన యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. వెంటనే వడ్ల కొనుగోలు వేగవంతం చేయా ల న్నారు. సన్న, దొడ్డు వడ్ల కు బొనస్ అని బోగస్ మాటలు చెప్పారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చలిలో రైతులు పడిగాపులు కాస్తున్నారని వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని తెలిపారు. మక్కలకు బోనస్ అన్నారు ఇప్పుడు దాని ఊసే లేదని పేర్కొన్నారు. కనీసం మక్కలు కొనే పరిస్థితి రాష్ట్రంలో కరువైందన్నారు. పత్తి రైతుల పరిస్థితి కూడా ఆగం అయిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అరిగోస పెడుతున్నాయని తెలిపారు. ఇప్పటికే యూరియా కొరతతో ఆగమైన రైతులకు కొనుగోలు సెంటర్ లో కొర్రీలు పెట్టి రైతులకు మరింత నష్టం చేస్తున్నారని చెప్పారు. ఎకరానికి 7



క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామని అంటే కొన్ని జిల్లాల్లో 11, 12 క్వింటాళ్ల పత్తి పండిందని వాళ్లు మిగిలిన పత్తిని ఏం చేయాలని ప్రశ్నించారు. ఒక వైపు జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం, మరో వైపు కేంద్ర ప్రభుత్వం సిసిఐ పత్తి కొనుగోలు సరిగా కొనుగోలు చేయడం లేదని చెప్పారు. రెండు పంటలకు రైతు బంద్ ఎగ్గొంటిండు బోనస్ లేదు, పంటల బీమా లేదు సగం మందికి రుణమాఫీ చేశారని తెలిపారు. సాగు నీరు సమయానికి అందక యూరియా అందక ఆకాల వర్షాలకు ఆగమైన రైతుల దీన పరిస్థితి కి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్నారు. 365 మిల్లులు ఉంటే కొన్నింటికే అనుమతి ఇచ్చారని అన్ని మిల్లులకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బ తిన్న రైతులకు ఇన్పుట్ సబ్సిడి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# కోర్టు ఆదేశాలు బేఖాతర్ చేసిన ఆర్డిఓ పై న్యాయమూర్తి సీరియస్




మొదటి పేజీ తరువాయి..

సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చెల్లించిన పరిహారం సరిపోకపోవడంతో, రైతులు 2011 లో జిల్లా కోర్టును ఆశ్రయించారు.2024లో ఈ కేసును విచారించిన మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, ముగ్గురు రైతులకు తగిన నష్టపరిహారం అందించాలంటూ తొర్రూరు ఆర్డీవోకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అయితే, ఆదేశాలను సవాల్ చేస్తూ ఆర్డీవో హైకోర్టును ఆశ్రయించినప్పటికీ,అక్కడ కూడా రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా వాయిదా వేస్తూ వచ్చారు.జిల్లా కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదన్న అభిప్రాయంతో, ప్రధాన న్యాయమూర్తి సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపినందుకు, తొర్రూరు ఆర్డిఓ కార్యాలయాన్ని జప్తు చేయాలని తీర్పు ఇచ్చారు.తీర్పు నేపథ్యంలో కోర్టు అధికారుల పర్యవేక్షణలో ప్రైవేట్ వాహనంలో ఆర్డీవో కార్యాలయానికి చెందిన బీరువాలు, కంప్యూటర్లు, కుర్చీలు, పత్రాలు సహా పలు సామాగ్రిని జప్తు చేసి రైతులు వెలుపలకు తరలించారు. కార్యాలయంలో ఒక్కసారిగా హడావిడి నెలకొనగా, ఈ పరిణామం జిల్లాలో చర్చనీయాంశమైంది.రైతుల నష్టపరిహారం కేసులో ఏర్పడిన ఈ కొత్త మలుపు, అధికారుల నిర్లక్ష్యం ఎంత దూరం వెళుతుందో మరోసారి చూపించిందని స్థానిక ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగింది

### రైతు కొరిపెల్లి శ్రీనివాస్ రెడ్డి



దంతాలపల్లికి చెందిన శ్రీనివాస్ రెడ్డి,ధర్మా రెడ్డి, వెంకన్న అను మేము ముగ్గురం అన్నదమ్ములం 2000 లో ఎస్సారెస్పీ కాలువ కింద భూమిని కోల్పోగా 2011 లో కోర్టులో కేసు వేశాను.నష్టపరిహారం చెల్లింపులో జాప్యం జరుగుతుందని,జిల్లా కోర్టు తదుపరి హైకోర్టును ఆశ్రయించాము.రెండు కోర్టులు నష్టపరిహారం చెల్లించాలని ఆర్డీవోను కోర్టు ఆదేశించింది.అమలు చేయకపోవడంతో జిల్లా కోర్టును ఈపి పిటిషన్ తో ఆశ్రయించగా కార్యాలయం ఆర్డిఓ కార్యాలయాన్ని జప్తు చేయాలని తీర్పునిచ్చింది. దీంతో మంగళవారం తొర్రూర్ ఆర్డీవో కార్యాలయంలోని ఫర్నిచర్, బీరువాలు తదితర సామాగ్రిని కోర్టు ఆదేశాల మేరకు తీసుకువచ్చామని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగిందని, రైతులకు జరుగుతున్న అన్యాయాల మీద ఇప్పటికైనా సంబంధిత రెవిన్యూ అధికారులు కనువిప్పు కలుగుతుం దని,కచ్చితంగా మాకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

# కాంగ్రెస్ తో రైతులకు కష్టాలు

**సీసీఐ తుగ్లక్ నిర్ణయాలతో పత్తి రైతులకు ఇబ్బందులు**

**రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**పత్తిపంటను పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్న**

**మాజీ మంత్రులు హరీష్ రావు,దయాకర్ రావు**

గీసుగొండ నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా కష్టాలు ఎదురవుతున్నాయని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.మండలంలోని మొగిలిచెర్లలో మహిళా రైతు అచ్చ శోభకు చెందిన పత్తిపంటను మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి,దాస్యం వినయ్ భాస్కర్ లతో పాటు పరువు మాజీ ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు,వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సిఎం కేసిఆర్ పాలనలో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి ఏనాడు ఇబ్బందులు పడలేదని సకాలంలో ఎరువులు,కల్తీలేని విత్తనాలు,నాణ్యమైన కరెంటు,పంట పెట్టుబడి అందేవని రైతులు తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒకసారిగా వ్యవసాయం దండగ అనేవిధంగా ఉందని వాపోయారు. కరెంటు లేక, కెనాల్ నీళ్లు అందక,కల్తీ విత్తనాలతో పంటలు సరిగా పండగ,పండిన పంటకు గిట్టుబాటు ధరలేక నానా అవస్థలు పడుతూ అప్పుల పాలయ్యామని రైతులు తెలిపారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఒక్కరు కూడా పరిశీలించలేదని అరకొర పండిన పంటలు రూ.8100/- లకు అమ్మే పత్తికి సీసీఐ కొర్రీలుపెట్టి కొనుగోలు చేయమని వెళ్లగొడితే పంటను విడిచిపెట్టి వస్తుంటే,మధ్య దళారులు





4500/- కు కొన్నారని రైతులు తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీల మోసపూరిత హామీలు నమ్మి గెలిపించి నందుకు ఇప్పుడు అనుభవిస్తున్నామని భాదను వ్యక్తపరిచారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని,సీసీఐ తుగ్లక్ నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని,పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారని తెలిపారు.ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.

### గంట గంటకు కరెంట్ పోతుంది...

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంట్ కష్టాలు ఎక్కువగా వస్తున్నాయని,గంట గంటకు కరెంట్ పోతుందని మహిళా రైతులు మాజీ మంత్రుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్ కు పత్తి అమ్మడానికి తీసుకెళ్తే 90%నిమ్ము ఉందని చెప్పి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు యూరియా బస్తాలకు,విత్తనాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని,ఏ టైమ్ లో అయినా కరెంట్ ఉండేదని వారు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైన హరిపిరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్నఉపాధ్యాయులు

తొర్రూరు నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండలం లోని హరిపిరాల హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవిలు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టిపిసి (ఎన్ టి పి సి) హైదరాబాద్ వారు ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు భార్గవ చారి (10వ తరగతి), తేజస్ (10వ తరగతి)లు వేసిన పెయింటింగ్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. నెల 21వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో సంబంధిత విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిని, ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకరాచారి, మధుకర్ రెడ్డి, సంపత్, రాజేశ్వర్, శంకర్, సంపత్ కుమార్, ఆంజనేయులు, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, రాజు, కోటేశ్వరరావు, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత.. సమిష్టి బాధ్యత

**డిటిసి సురేష్ రెడ్డి**

**ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే ప్రమాదాల నివారణ**

హనుమకొండ, నవంబర్ 18 మేజర్ న్యూస్ ప్రతినిధి (సూర్య): రోడ్డు భద్రత అనేది కేవలం రవాణా శాఖ కే పరిమితమైన అంశం కాదని, వివిధ శాఖల సమన్వయంతో సమిష్టి బాధ్యతతోనే ప్రమాదాల నివారణకు కళ్లెం వేయవచ్చని డిప్యూటీ ట్రాన్స్పోర్టు కమిషనర్ నరేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. హనుమకొండ అశోక కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రత, వివిధ చట్టాల ప్రమేయం, వినియోగదారుల హక్కుల పరిరక్షణపై సెమినార్ జరిగింది. సెమినార్ కు ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ జి. సురేష్ రెడ్డి, గౌరవ అతిథులుగా లీగల్ మెట్రాలజి అసిస్టెంట్ కంట్రోలర్ యస్. రాజేశ్వర్ , మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. మాధవి హాజరయ్యారు. దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ




సమావేశం జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అధ్యక్షతన జరుగగా సమన్వయ కర్త లుగా సౌత్ సెక్రటరీ జనరల్ మొగిలి చర్ల సుదర్శన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ లు వ్యవహరించారు. సెమినార్ లో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ జి. సురేష్ రెడ్డి మాట్లాడుతూ, అత్యధిక రోడ్డు ప్రమాదాలు మితిమీరిన వేగం వల్ల , మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరగడం, డ్రైవర్ నిర్లక్ష్యం కూడా తోడవుతున్నదని అన్నారు. భారీ వాహనాల డ్రైవర్లకు మోటార్ వెహికల్ చట్టాల పట్ల అవగాహన తప్పనిసరి అని తెలిపారు. రోడ్డు భద్రత అంశం కేవలం రవాణా శాఖ వరకే పరిమితం కాకుండా, అన్ని శాఖలు రోడ్డు, భవనాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, నేషనల్ హైవే, మునిసిపల్ శాఖలు సంయుక్తంగా చర్యలు



అవసరమని తెలిపారు. లీగల్ మెట్రాలజి అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఆటోమొబైల్ రంగంలో స్టాండరడ్స్ లపై వాహన కొనుగోలు దారులకు అవగాహన తప్పనిసరి అని తెలిపారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ ఆమోదం , లీగల్ మెట్రాలజి ప్యాకింగ్ నిబంధనలతో కూడిన 'స్టాండర్డ్స్' వాహనాలు కొనుగోలు చేసినప్పుడు రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య పూర్తిగా తగ్గించవచ్చని తెలిపారు. స్టాండర్డ్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారాలు ఇంకా విస్తృతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. లీగల్ మెట్రాలజి శాఖ వినియోగదారుల రక్షణ లో నిరంతరం క్రియాశీలక పాత్ర వహిస్తున్నదని అన్నారు. మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. మాధవి మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో రోడ్ల డిజైనింగ్ లో లోపాలు లేకుండా చూస్తామని తెలిపారు. డెత్ స్పాట్స్ ను తొలగించడం లో మునిసిపాలిటీ తో పాటు రోడ్డు భవనాల శాఖ ముఖ్య పాత్ర ఉన్నదని ఆమె అన్నారు. ఈ సెమినార్ లో పాల్గొన్న 28 వినియోగదారుల సంఘాల ప్రతినిధులు రోడ్డు







భద్రత పై వారి వారి సూచనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి, కార్యదర్శి సుప్రభ హత్వర్, నిజామాబాద్ జిల్లా వినియోగదారుల ప్రతినిధులు సందు ప్రవీణ్ కుమార్, గైనీ రత్నాకర్, మహదేవుని శ్రీనివాస్, వి. యన్. వర్మ, రాజుల రాంనాథం, యాటకర్ల దేవేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గన్నోజు నాగరాజు, హన్మకొండ అధ్యక్షుడు గంగ రాజు సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రావుల రంజిత్ కుమార్, ముర హరి కార్తీక్ , మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామారపు రాము, రవాణా శాఖ అధికారులు, లీగల్ మెట్రాలజి అధికారులు పాల్గొన్నారు. అనంతరం



సెమినార్ కు అధ్యక్షత వహించిన సాంబరాజు చక్రపాణి, సమన్వయ కర్తలు మొగిలి చర్ల సుదర్శన్, బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ లు ప్రవేశ పెట్టిన తీర్మానాలను సెమినార్లో ఆమోదించారు. రోడ్డు ప్రమాదాలకు మొదటి కారణం వాహనాల డిజైనింగ్ లో లోపాలు డ్రైవింగ్ నిర్లక్ష్యం , రోడ్డు వాతావరణం ,రోడ్డు డిజైనింగ్ లో లోపాలు ప్రధాన కారణాలుగా పేర్కొంటూ వీటిపై తదుపరి చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వినియోగదారుల ప్రతినిధులుగా వివిధ రంగాలలో గణనీయ సేవలు చేసిన వినియోగదారుల ప్రతినిధులను వశంతా పత్రాలతో సత్కరించారు.

## మిల్లెట్ యూనిట్ నిర్వాహకులకు ఎంపీ ప్రశంసలు



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 18 మేజర్ న్యూస్: ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలు ఏర్పాటు చేసిన మిల్లెట్ తో చేసిన తినుబండారాల స్టాల్ ను మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా. కడియం కావ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలతో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతున్న తీరును ప్రశంసించారు. మహిళలు తయారు చేస్తున్న ఆరోగ్యకరమైన మిల్లెట్ ఉత్పత్తులను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మిల్లెట్ యూనిట్ కార్యకలాపాలు, మహిళల తయారీ నైపుణ్యం, మార్కెటింగ్ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఇలాంటి యూనిట్లు కీలక పాత్ర పోషిస్తాయని, జిల్లా స్థాయిలో మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొనేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి కాటారం సబ్ కలెక్టర్ మహేంద్ర డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాలకృష్ణ, జిల్లా అధికారులుచెల్పూర్ మిల్లిట్ యూనిట్ నిర్వహణ మహిళలు రజిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### కొనుగోళ్లు చేసి వెంట వెంటనే తరలించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 18,మేజర్ న్యూస్ (సూర్య):. దాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా పర్యటించారు.మండలంలోని మూడుపూగల్, అయోధ్య,ఆమనగల్, ఐకెపి, సహకార శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న



కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు టెంట్స్ చైర్స్ సదుపాయాలు కల్పించాలని, సన్న వడ్లు, దొడ్డు వడ్లు కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోళ్లు చేసి వెంట వెంటనే తరలించాలని వాతావరణ మార్పులు తదితర అంశాలపై రైతులకు సమాచారం అందించాలని సూచించారు,రవాణా చేయు విషయం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతు వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరితగతిన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చర్ మిషన్, ప్యాడీ క్లీనర్స్, వేయింగ్ మిషన్స్ అందుబాటులో



ఉంచుకోవాలని సూచించారు.కేంద్రాలలో ధ్యానం వచ్చే వివరాలు రిజిస్టర్ గన్ని సంచుల రిజిస్టర్, రైతుల వారి కొనుగోళ్ల చెల్లింపుల రిజిస్టర్,రవాణా, స్టాక్ రిజిస్టర్, లను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ప్రత్యేక అధికారులు, అన్ని కేంద్రాలను పరిచిలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఏడీఏ శ్రీవాసరావు, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఏవో తిరుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.



# సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### 72వ అఖిల భారత సహకార వారోత్సవాలలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, టీ ఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు



హనుమకొండ, నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని డీసీసీ బ్యాంక్ లోని ఆడిటోరియంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సహకార సంఘాలు, సమాఖ్యలు కలిసికట్టుగా ఉన్నప్పుడే సహకార వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వ్యక్తులు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సహకార రంగంలో ఏర్పాటైన అమూల్ విజయ ప్రస్థానం గురించి కలెక్టర్ ప్రస్తావించారు. పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి అమూల్ అనేది ఎంత పెద్ద బ్రాండ్ అనేది అందరికీ తెలుసునని, వర్గీస్ కురియన్ ప్రోత్సాహంతో 250 మంది రైతులతో అమూల్ కోఆపరేటివ్ సొసైటీ ని ఏర్పాటు చేసి ప్రారంభించారని పేర్కొన్నారు. ఈరోజు మన దేశం పాల ఉత్పత్తి ఎగుమతిలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. సహకార సొసైటీతోనే ఈ ఘనత లభించిందన్నారు. అమూల్ వార్షిక ఆదాయం సుమారుగా 70 వేల కోట్లకు చేరిందన్నారు. సహకార రంగంలో అమూల్ ప్రముఖంగా నిలిచిందన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు సహకార రంగంతో అగ్రగామిగా నిలిచిన అమూల్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా హనుమకొండ జిల్లాలో ముల్కనూర్ సొసైటీ, రాష్ట్రంలో ఉన్న విజయ డైరీ సహకార రంగంలో విజయవంతంగా సాగుతూ స్థిరంగా నిలబడ్డాయని అన్నారు. ఇదే విజయ పరంపరను సొసైటీలు కొనసాగించాలని ఆకాంక్షించారు. తాను కొత్తగా జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పుడు జిల్లా సమాఖ్య, ఎఫ్ పీ ఓ లతో సమావేశం నిర్వహించి సొసైటీల పనితీరు ఎలా ఉందని, ఎలా సాగుతున్నాయని అడిగినట్లు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తున్నట్లు వారు చెప్పారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అవసరాల మేరకు సొసైటీలు ఏమేమి చేయవచ్చుననే పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. యువత సృజనాత్మక ఆలోచనలు, మెలకువలను కలిగి ఉంటారని సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలలో జన బలం, డబ్బులు ఉన్నాయి కాబట్టి యువతను కలుపుకొంటే చాలా ప్రాజెక్టులనూ చేపట్టవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా వినూత్నంగా సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలతో పెట్రోల్ బంకులు , సెరికల్చర్ యూనిట్లు, సోలార్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్రియేటివిటీ, ఇన్నోవేషన్ కు హద్దే లేదని అన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు ఇదే విధంగా మున్ముందు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. జిల్లా



యంత్రాంగం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు సొసైటీలకు అందజేస్తామన్నారు. 72వ అఖిలభారత సహకార వారోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. అనంతరం టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ౽ దేశంలో సహకార వ్యవస్థ విజయవంతంగా సాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ ఆదర్శంగా సాగుతుందన్నారు. సహకార సంఘాలు, సహకార బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయని అన్నారు. రైతులు, మహిళలు, యువత, వ్యాపారులకు వరంగల్ డీసీసీబితో పాటు రాష్ట్రంలోని మరో తొమ్మిది డిసీసీ బ్యాంక్ లు రుణాలను అందించి అభివృద్ధి కి కృషి చేస్తుందన్నారు. పలు మహిళా సమాఖ్యల ప్రతినిధులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్న విధానం గురించి వివరించారు. వివిధ రంగాల్లో కనపరిచిన సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నాబార్డు డిజిఎం చంద్రశేఖర్, హనుమకొండ డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, సంబంధిత శాఖ అధికారులతో పాటు వివిధ సహకార సంఘాలు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలోని వనరులను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 18 మేజర్ న్యూస్: జిల్లాలోని వనరులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు, దిశా కమిటీ చైర్మన్ డా కడియం కావ్య అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశం డా కడియం కావ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్విని యోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు.జిల్లా విద్యా హబ్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైద్య సేవలపై సమీక్షించిన చైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కు.ని. ఆపరేషన్లు అవగహన కల్పించాలని సూచించారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్సీడీ, డయాబెటిస్, హైపర్ టెన్షన్, కాన్సర్ స్క్రీనింగ్ పకడ్బందీగా జరగాలని స్పష్టం చేశారు. గుర్తించిన వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మలేరియా సోకకుండా ముందస్తు పరీక్షలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉన్నందుకు వైద్య సేవలను అభినందించారు. డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథకాలు ఇస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులు అరిజం ఆరోగ్య ఆర్టిజం సమస్యల పరీక్షలు నిర్వహించేలా అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 431 పాఠశాలలున్నాయని, 14208 విద్యార్థులున్నారని తెలిపారు. పిఎం శ్రీ 8 పాఠశాలలు ఉన్నాయని, నూతనంగా ఒక పాఠశాలకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు. నోట్స్ లో పిఎం శ్రీ వివరాలు పెట్టాలని తెలిపారు. 12 భవిత కేంద్రాల్లో 60 మంది విద్యార్థులు ఉన్నారని డీఈఓ చెప్పిన సమాచారం మేరకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ఎంపీ అడిగిన ప్రశ్నలకు డీఈఓ సమగ్ర సమాచారం చెప్పడంలో డీఈఓ కన్ ఫ్యూ జ్ అవుతున్నారు, ఈ సారి సమగ్ర సమాచారంతో రావాలని, సమగ్ర సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కెజిబివి పాఠశాలల్లో స్వీయ రక్షణ, యోగా, ఆరోగ్య పరీక్షలు, రక్త హీనత ఉన్నవాళ్లను గుర్తించి వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా, ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. మైనింగ్ ఇక్కడ జరుగుతుంది, సీఎస్ ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు ఇస్తున్నారు, ఎందుకు అలా జరుగుతుంది, మీకు ఎలాంటి పవర్స్ ఉండవా అంటూ మైనింగ్ అధికారిని. ప్రశ్నించారు. సింగరేణి, జెన్ కో సీఎస్ఆర్ నిధులు ఇవ్వకపోతే ఇలా? ఇది సులభంగా వదిలే విషయం కాదని, పిర్యాదు చేస్తే ఎలా వుంటదో చెప్పండి అని అన్నారు. సింగరేణి అధికారులు సమావేశానికి ఎందుకు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎంపీ రైల్వే లైన్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపామని, బొగ్గు రవాణా వల్ల రహదారులు పాడవుతున్నాయని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.




సిఎండి కి బదులు.మీకు కూడా తెలిసి ఉండాలి కదా అంటూ సింగరేణి జియంపై ఆగ్రహం వ్యక్తం చేసారు.శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి సిఎస్ఆర్ నిధులు ప్రాథమిక పనులకు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. చట్టం 10 కిమీ పరిధిలో ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి 20 కిమి ఇవ్వాలని ఉందని విద్యా, వైద్య, అభివృద్ధికి ఇవ్వడం లేదని, ఇంట్లో ఆస్థిలా లెక్కపెడుతున్నారని ప్రజలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నా ఖర్చు పెట్టె పరిస్థితి ఎందుకు లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. మా నిధులు మాకు ఇస్తలేరని ఇక్కడ కాకుండా వేరే ప్రాంతాలకు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. పనులు చేసిన వాళ్లు మా ఇంటికి వస్తున్నారని, ఆన్లైన్ చేయాలని, రాజుల సొమ్ము రాళ్ళ పాలని ఎందుకు ఎక్సెస్ ఇచ్చారని, పనులు అయిపోయాయి ప్రారంభం కాని పనుల వివరాలు తనకు తెలియచేయాలని పీఆర్ ఈఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు నిధులు ఇస్తున్నాయని ఎందుకు, కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మధ్యలో విద్యుత్తు పోల్స్ ఉన్నాయని ప్రజలు ప్రమాదాలతో మరణి స్తున్నారని ఈ సమస్య ఉన్నదా లేదా అంటూ పీఆర్ ఇంజినీర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంఎఫ్టీ పక్కదారి పట్టించొద్దు, పక్క దారి పడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కెజిబివిల్లో చాలా సమస్యలు ఉన్నాయని, డీఈఓ గా ఏవైనా సమస్యలు నా దృష్టికి తెచ్చారా, పేపరు పెడితే సరిపోదని నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అర్బన్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించాలని స్పష్టం చేశారు. పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు అనుమతులు ఇవ్వాలని, తీస్తే రైతులు పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంధాల య సంస్థ చైర్మన్ రాజబాబు,డిఆర్డీఓ బాలకృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు జలసంచాయ్ జన భాగి దారి అవార్డు

**జాతీయస్థాయిలో విరాజిల్లిన జనగామ జిల్లా ఖ్యాతి**

**దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరీలో జనగామ జిల్లాకు రెండవ స్థానం అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జల్ సంచాయి జన భాగీ దారి 2.0 క్రింద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ 24 జూన్ 2025 రోజన మన జిల్లా మన నీరు అనే నినాదం తో కలెక్టర్ కార్యాలయం ప్రాంగణం లో తక్కువ ఖర్చు తో వర్షపు నీటి ఇంకుడు గుంత నిర్మా ణాన్ని ప్రారంభించి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు తగు సూచనలు చేస్తూ జిల్లా లోని ప్రతి గ్రామ మండల, జిల్లా, స్థాయి అధికారులకు టార్గెట్ ఇచ్చారు. తక్కువ ఖర్చు తో వర్షపు నీటి సంరక్షణ గుంతలు ఇప్పటి వరకు 7350 నిర్మాణం పూర్తి కాగావచ్చే సంవత్సరం మార్చ్ 31 వరకు సుమారు 50000 వర్షపు నీటి సంరక్షణ గుంతలు నిర్మిచాలని కలెక్టర్ జిల్లా లోని అధికారులకు, సామాజిక సంస్థ లకు, ప్రజలకు తెలిపారు తద్వారా మన జిల్లా లో త్రాగు, సాగు నీటి ఏడ్డది రాకుండా చూడాలిసి బాధ్యత జిల్లా లోని అందరి మీద ఉందన్నారు జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 18 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ సంచాయ్ – జన్ భాగీధారీ కార్యక్రమంలో సౌత్ జోన్లో జిల్లా కి ద్వితీయ స్థానం సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. కోటి కోట్ల నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించింది. ఈ సంద ర్భంగా కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. మంగళవారం న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పురస్కారం అందుకున్నారు.2024–25 ఆర్థిక సంవత్స రం లో జల్ సంచాయి జన్ భాగీ దారి (1.0) లో భాగంగా జిల్లా లోని వివిధ ప్రభుత్వ, ప్రయి వేట్ కార్యాలయలలో (1)వర్షపు నీటి ఇంకుడు గుంతలు,రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ , బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ , పాం పాండ్స్, చిన్న నీటి ఊట కుంటలు ,కాంటూరు కందకా లు , మ్యాజిక్ సోక్ పిట్స్ , చెక్ డ్యామ్స్ ఇట్టి పనులు జాతీయ ఉపాధి హామీ పతకం నిధుల తో జిల్లా లోని 281 గ్రామ పంచాయతీ లలో అవసాలలో 30569 పనులను చేపట్టగా భూగర్బ జల నీటి మట్టం పెరిగింది తద్వారా త్రాగు,సాగు నీటి ఏడ్డది లేకుండా పోయింది, ఇట్టి పనులను కేంద్ర జల్ శక్తి శాఖ గుర్తించి జిల్లా కు జల పురస్కారం క్రింద ఒక్క కోటి నగదు రూపాయలు ఇచ్చింది. 2025–26 ఆర్థిక సంవత్సరం లో



## విద్యార్థులకు నీట్, జేఈ, ఎంసెట్ శిక్షణ ఇవ్వాలి

**జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ, నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను నీట్, జేఈ, ఎంసెట్, తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విధంగా కోచింగ్ ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్, సాంఘిక సంక్షేమ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే విద్యాసంస్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో నీట్, జేఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్, విద్యార్థుల ఎంపికకు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సెంటర్ ఆఫ్ ఎక్స్లెన్స్ ల్లో టెస్టు లను నిర్వహిస్తున్నారా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసముద్రంలో గిరిజన విద్యార్థులకు స్టెమ్ –60 అనే కార్యక్రమంతో నీట్, ఎంసెట్, జెఈఈ కోచింగ్ ఇస్తున్నారని, ఇదే తరహాలో ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల జూనియర్ కళాశాలల్లోనూ కోచింగ్ ను నిర్వహించాలన్నారు. ఇందుకు విద్యార్థుల ఎంపికకు సంబంధించి మూడు విడతలుగా పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నీట్, ఎంసెట్,జేఈఈ,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, కేజీబీవీ, టిఎస్ఆర్జెసి, మైనారిటీ, మోడల్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, డీటీడబ్ల్యూవో ప్రేమ కళ, బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, వివిధ గురుకులాల ఆర్సిఓలు, అధికారులు పాల్గొన్నారు.

### పార్కులు, పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ

## ఎస్‌హెచ్‌జీ బృందాలకు అప్పగింత

### నగర మేయర్ గుండు సుధారాణి

### హార్టికల్చర్ సిబ్బంది తో సమావేశం



వరంగల్ టౌన్, నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: పార్కులు పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ ఎంపిక చేసిన ఎస్ హెచ్ జీ బృందాలకు అప్పగించనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో హార్టికల్టర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మీడియన్లు జంక్షన్ ల నిర్వహణ తో పాటు మడికొండ నుండి సెంట్రల్ లైటింగ్ లో చెట్లు పెరిగి చీకటిగా ఉందని డి ఆర్ ఎఫ్ వారి సమన్వయం తో కొమ్మలను ట్రిమ్మింగ్ చేయాలని, వచ్చే సంవత్సరం ప్లాంటింగ్ కోసం నర్సరీ లలో పెంచడానికి నగర అవసరాలు లక్ష్యం ఎంత ఉంది అని మేయర్ అధికారులను అడిగి తెలుసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అమృత్ మిత్ర 2.0 కార్యక్రమం లో భాగం గా హార్టికల్టర్ మెప్మా విభాగాలు సమన్వయం చేసుకొని స్వయం సహాయక బృందాలకు పార్కులు, పట్టణ ప్రకృతి వనాలు నిర్వహణను 3 గ్రూప్ లను గుర్తించి వారికి అప్పగించాలని మేయర్ సి హెచ్ ఓ ను ఆదేశించారు. సమావేశంలో లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి హెచ్ ఓ రమేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి, అశ్విని అనుహ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



### వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్.18, మేజర్ న్యూస్ (సూర్య): వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ పింగళి శ్రీనివాసరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం హై స్కూల్ స్థాయి 9వ తరగతి మరియు పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు. లైబ్రరీస్ ది హార్ట్ ఆఫ్ నాలెడ్జ్ అనే అంశంపై వ్యాస రచన పోటీ అదేవిధంగా ఏడవ తరగతి మరియు ఎనిమిదవ తరగతి విద్యార్థుల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. 300 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితగా విచ్చేసిన మాట్లాడుతూ రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ పింగళి శ్రీనివాసరావు. ఒక మనిషి ఓడిపోతే ఇతరులు గేలి చేస్తారు కానీ పుస్తకాలు ఓదారుస్తాయి కావున చదివే అలవాటును పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి శ్రీలత, గ్రంథపాలకులు జీ విజేందర్ ,సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బి భూలక్ష్మి ,బి యాదమ్మ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు జంపాల నారాయణ శ్రీధర్, ఎండి సత్తార్, సయ్యద్ రషీద్,వెల్దీ వినోద్ ,కే అజయ్ ,ప్రవీణ్ గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

### జాతీయస్థాయిలో విరాజిల్లిన వరంగల్ జిల్లా ఖ్యాతి

### దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి - 2 లో

### వరంగల్ జిల్లా కు ప్రథమ స్థానం

### న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు

### స్వీకరించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్ , నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: మరోసారి జాతీయ వేదికపై వరంగల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. వరంగల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం జల్ శక్తి అభియాన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో 2024-2025 సం.కు సంబంధించి 'జల సంచాయ్ -జన్ భాగీదారి 1.' అవార్డు కు దక్షిణ భారత దేశం లో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు తొలి స్థానం దక్కిన తరుణం లో మంగళ వారం డిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు స్వీకరించారు.అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారిలో తొలి స్థానం దక్కడంతో






పాటు అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘనత సాధ్యమైందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం తో నీటి సంరక్షణ పనులను జిల్లాలోని ప్రజల భాగస్వామ్యంతో 42,342 ఇంకుడు గుంతలు, 8,013 సేద్యపు కుంటలు, 260 చేప పిల్లల పెంపకం కుంటలు, మట్టి కట్టలు, రాక్ పిల్ డ్యామ్ లు, కాంటూరు కందకాలు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, బోరు బావుల పునరుద్ధరణ పనులు, ఫీడర్ కాలువలు, చెక్ డ్యామ్ లు, గ్రామాలలో బోరు బావుల వద్ద వృధా గా పోయే నీటిని భూమిలోకి ఇంకే విధంగా రీఛార్జ్ పిట్ లతో పాటు రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్, అటవి భూములలో కందకాలు, చిన్న ఊట కుంటలు మొదలైన నీటి సంరక్షణ పనులను చేయడం జరిగిందని ఈ నీటి సంరక్షణ పనుల వలన జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. అవార్డు తో పాటు జిల్లా కు రూ.కోటి రూపాయల నగదు కూడా దక్కిందని అన్నారు.అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామిరెడ్డి ఉన్నారు. వరంగల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

### యువతలో ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 18 మేజర్ న్యూస్: ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు అన్నారు. మంగళవారం భూపాలపల్లిలోని మంజూరునగర్ ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి




పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను



ప్రదర్శించి కీర్తి పొందాలన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరించాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ కోట రాజబాబు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ కాటారం మాజీ ఎంపిపి సమ్మయ్య జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ ద్వారా అధిక లాభాలు పొందవచ్చు



## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి

వరంగల్ ,నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఆయిల్ పామ్ సాగు చేపడితే సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ ద్వారా అధిక లాభాలు పొందవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి అన్నారు.మంగళవారం వర్ధన్నపేట రైతు వేదికలో సహకార శాఖ కమిషనర్, మంత్రి ఆదేశాల మేరకు, జిల్లాలోని సహకార సొసైటీల ద్వారా రైతులకు ఆయిల్ పామ్ పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి నీరజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా సదస్సుకు ముఖ్య అతిథి గా జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూరైతులు సమగ్రంగా ఆలోచించి, తమ వ్యవసాయ భూములలో ఆయిల్ పామ్ సాగు చేపడితే, సంప్రదాయ పంటలతో పోలిస్తే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాలు, మట్టిపెల్లలు లేకుండా నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరను పొందాలని రైతులకు సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అయిల్ పామ్ సాగు విధానాలు, సాగు చేయాల్సిన తగిన ప్రాంతాలు, నీటి నిర్వహణ, పంట రోగాల నియంత్రణ తదితర అంశాలపై రైతులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం సాధ్యమని వివరించారు.డీసీఓ నీరజ మాట్లాడుతూ ఇదివరకే వరంగల్ జిల్లా గీసుకొండలో సొసైటీల సెక్రటరీలకు ఆయిల్ ప్పా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, వాటి భాగంగా వర్ధన్నపేట మండలంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి సహకార సంఘం ద్వారా కనీసం 100 ఎకరాల మేరకు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడం లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్, వ్యవసాయ శాఖ ఏఏఓ, సహకార శాఖ అధికారులు, సొసైటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# నగరాన్ని డ్రగ్ రహితం గా మార్చడానికి సమన్వయం తో పనిచేయాలి

## నగర మేయర్ గుండు సుధారాణి

**నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో పాల్గొన్న మేయర్**

**మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం గా కే ఎం సి నుండి బల్దియా ప్రధాన కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ**

వరంగల్ టౌన్, నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: నగరాన్ని డ్రగ్ రహితం గా మార్చడానికి సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.నషా ముక్త్ భారత అభియాన్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాల నుండి జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం వరకు బల్దియా అధికారులు, సిబ్బంది, కార్మికులు వివిధ కార్మిక సంఘాలు ,కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా మాదక ద్రవ్య రహిత సమాజంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలు చేపట్టడం



జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్ రహితంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అనేక చర్యలను తీసుకుంటూ ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ బాధ్యతే కాకుండా సమాజం కూడా బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు భాగస్వామ్యంతోనే డ్రగ్ రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఇలాంటి ర్యాలీ లను నగర వ్యాప్తంగా చేపట్టాలని, నగరంలో ఎక్కడ డ్రగ్స్ అమ్మిన సేవించిన పోలీసు సహకారంతో అరికట్టాల్సిన అవసరం ఉందని, యువత పెడదారిన పడకుండా వారి భవిష్యత్తును మంచి మార్గంలో కొనసాగడం పై దష్టి సారించాలని అన్నారు. గతంలో యువత మాత్రమే దీని బారిన పడేవారని ఇప్పుడు పిల్లలు కూడా దీని బారిన పడడం విచారకరమని అన్నారు. నగరం లోని స్లం ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేక దష్టి సారించాల్సిన అవసరం ఉందని, డ్రగ్స్ తీసుకోవడం వల్ల విచక్షణ కోల్పోవడం మానసిక సమస్యకు ఏర్పడతాయని, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సీఎం హెచ్ఓ డా. రాజారెడ్డి,సి హెచ్ ఓ రమేష్ ,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఉప కమిషనర్లు సమ్మయ్య, ప్రసన్నారాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






# శీతాకాలం నేపథ్యంలో పిల్లలకు తగిన ఏర్పాట్లు సమకూర్చాలి

**డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి**

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, నవంబర్ 18,మేజర్ న్యూస్ (సూర్య) : శీతాకాలం నేపథ్యంలో పిల్లలకు తగిన ఏర్పాట్లు సమకూర్చాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ (ఓల్ కలెక్టరేట్) తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాయ్స్ ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టడీ అవర్లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడారు. వసతి గృహంలోని డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన రుచికరమైన వేడివేడి ఆహారాన్ని అందించాలని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రతి సబ్జెక్టులో పట్టు సాధించే విధంగా పిల్లలకు విద్యా బోధనలు అందించాలని, పిల్లలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరు శాతం పెంచాలని, సూచించారు.షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు.పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు.అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు.టైం టేబుల్ ప్రకారం తరగతి లను నిర్వహించాలని ఆదేశించారు.ఆయన వెంట స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్ రావు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# నివాళులర్పించిన ఎర్రబెల్లి, చల్లా



గీసుగొండ నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్,ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తల్లి ఎల్లమ్మ సోమవారం సాయంత్రం మృతిచెందారు.ఈ సందర్భంగా మంగళవారం ఎల్లమ్మ పార్దేవదేహాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పోలీస్ ధర్మారావ్,చింతం సదానందం,చల్లా వేణుగోపాల్ రెడ్డి,జైపాల్ రెడ్డి,ముంత రాజయ్య,గుర్రం రఘు,పసుల రాజేందర్,సిరీసే శ్రీకాంత్,మంద రాజేందర్,ఎండి జహీర్,మున్నా,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ కేడీసీలో సర్దార్150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**







హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్150 ఐక్యత పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. అలాగే డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దడానికి భారత ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను యువత తో చేయించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించారు. ఐక్యత పాదయాత్ర కేడీసీ కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పోలీస్ కమిషనరేట్ మీదుగా అంబేద్కర్ సర్కిల్, కాళోజి కూడలి, ఏకశిలా పార్క్, బాలాసముద్రం, హనుమకొండ బస్ స్టేషన్ మార్గం నుండి తిరిగి కేడిసి కాలేజ్ గ్రౌండ్స్ కు చేరుకుంది. కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కాకతీయ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్, కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్స్వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ ఇస్తారి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ అప్పయ్య, ప్రభుత్వం చే నామినేట్ అయిన మెంబర్స్ జయంత్ లాల్, సాంద్ర మధు, తీగల భరత్, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి నుండి 10 టి, 4 ఎయిర్, 1 సి టి ఆర్, 8ఖీ బెటాలియన్స్, అలాగే మెప్మా మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 2000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్యాలెస్ వదిలి వ్యవసాయ మార్కెట్లకు రండి

**బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతుల పక్షాన పోరాడుతుంది**

**రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన హరీష్ రావు**

**రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న మాజీమంత్రి**

కేసముద్రం,నవంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతుల పక్షాన పోరాడుతుందని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను బారసా జిల్లా అధ్యక్షురాలు,మాజీ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత, రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్ నాయక్, డీఎస్ రెడ్యా నాయక్, పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా మార్కెట్ లో రైతులు పడుతున్న ఇబ్బందులు, విక్రయానికి తెచ్చిన ఉత్పత్తులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..వరంగల్ తర్వాత అతిపెద్ద మార్కెట్ కేసముద్రం మార్కెట్ లో ఇవాల్టికి కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ప్రారంభం కాలేదని అన్నారు. రాష్ట్రంలో ఇంకా 2000 వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. కేసముద్రం మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సన్న వడ్లకు 1400 కోట్ల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన మక్కకు ఒక రూపాయి కూడా ప్రభుత్వం చెల్లించలేదని,తక్షణమే వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు .పోయిన యాసంగికి సంబంధించిన బోనస్ 1100 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

**రైతుబంధు ఇవ్వలేదు. రుణమాఫీ పూర్తి చేయలేదు...పంట బీమా లేదు..**

రైతుబంధు ఇవ్వలేదు. రుణమాఫీ పూర్తి చేయలేదు... పంట బీమా లేదు. కరెంటు లేదు. నీళ్లు లేవన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని, రోజుల తరబడి ఇక్కడే వేచి ఉంటున్నా కనీస సౌకర్యాలు లేవని మాజీ మంత్రి హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

**పత్తి రైతుల గురించి ప్రతిపక్షం కదిలినంకనే ప్రభుత్వానికి చలనం...**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హడావిడిగా జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో మీటింగ్ పెట్టి సమస్య పరిష్కరించి రేపటి నుంచి పత్తి కొంటామని అన్నారు. ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కదులుతే తప్ప అధికార పార్టీలో కదలిక రాలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా రైతుల పక్షాన పోరాడుతుంది కాబట్టే కాంగ్రెస్ కి కదలిక వచ్చింది. బీఆర్ఎస్



కొట్లాడింది కాబట్టే జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు మైనార్టీకి మంత్రి పదవి ఇచ్చారు. వరదలో వల్ల జిల్లాలో అనేక రోడ్లు తెగిపోయాయి. మహబూబాబాద్ సీతారామ తండాలో కొత్త ఇండ్లు కట్టిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పాడని గుర్తు చేశారు.ఇప్పటివరకు ఒక ఇల్లు కట్టలేదు. తెగిపోయిన రోడ్లకు మరమ్మతులు చేయలేదని,మహబూబాబాద్ లో ఇసుక మాఫియాగా కాంగ్రెస్ నాయకులు చెలామణి అవుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నప్పుడు 1000 రూపాయలకు ఉన్న టన్ను ఇసుక ఈరోజు 3 వేలకు కాంగ్రెస్ పెంచిందని ఆరోపించారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటకు ఎకరానికి 10,000 ఇస్తానని వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చెప్పాడు. పంటల బీమా అమలు చేస్తామన్న వరంగల్ డిక్లరేషన్ హామీ ఏమైంది రేవంత్ రెడ్డి? అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు.అకాల వర్షాల కారణంగా పంట దెబ్బతిన్న రైతులకు వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.దయాకర్ రావు , రెడ్యా నాయక్ కోరినందుకు మహబూబాబాద్ లో వంద పడకల ప్రభుత్వాసుపత్రిని బీఆర్ఎస్ సమయంలో మంజూరు చేశామని, కాంగ్రెస్ పాలనలో వాటి పురోగతి లేదని అన్నారు. రేవంత్ రెడ్డి డోర్నకల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం కొబ్బరికాయ కొట్టారు. ఇప్పటివరకు ఇటుక కట్టింది లేదు మట్టి తవ్వింది లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడి కింద ఇక్కడ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మార్చామని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ రెడ్డి ...**

రేవంత్ రెడ్డి పాలనలలో 67000 మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. వైద్యం అటకెక్కింది రైతులకు యూరియా దొరకదు గుంతలు లేని రోడ్డు లేదు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక గుంత లేకుండా రోడ్డు ఉందా మంత్రి వెంకట్ రెడ్డి అని ప్రశ్నించారు. మల్యాలలో వెంటనే హార్టికల్చర్ కాలేజీ పనులను ప్రారంభించాలి. హార్టికల్చర్ కాలేజీని తరలించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నామన్నారు.

**కనీసం మున్సిపల్ బిల్డింగులను పూర్తిచేసే పరిస్థితి లేదు.**

ఈ ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి లేదు. డిప్యూటీ స్పీకర్ పదవి లేదు. అసెంబ్లీ పెట్టే దమ్ము లేదు. రేవంత్ రెడ్డికి ప్రతిపక్షాలు ప్రశ్నిస్తాయేమో అని అసెంబ్లీ పెట్టే ధైర్యం లేదు.అసెంబ్లీ పెట్టి డిప్యూటీ స్పీకర్ ని ఎన్నిక చేసే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. ప్రతిపక్షాలు నిలదీస్తాయి అని భయపడి అసెంబ్లీ పెట్టడం లేదా రేవంత్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే అసెంబ్లీ సమావేశాలు పెట్టండని డిమాండ్ చేశారు. డిప్యూటీ స్పీకర్ ఎన్నిక పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంటనే గిరిజనులకు, లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కేసీఆర్ బంజారాహిల్స్ లో బంజారా భవన్,కొమురం భీమ్ భవన్ కట్టి గిరిజనులను లంబాడీలను గౌరవించుకున్నారని అన్నారు. వెంటనే మక్కలు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, వెంటనే పంటలు కొనుగోలు చేయాలని,పత్తి రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ నజీర్ అహ్మద్,మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, రావుల రవిచందర్ రెడ్డి, నీలం దుర్గేష్, కముటం శ్రీనివాస్,జాటోత్ హరీష్ నాయక్,గుగులోత్ వీరు నాయక్, మోడెం రవీందర్ గౌడ్, దీకొండ వెంకన్న, దార్ల రామ్మూర్తి, కొండ్రేడ్డి రవీందర్ రెడ్డి, గణపారపు రమేష్, కొమ్ము రాహుల్, దుబ్బాకుల వెంకన్న, ఎన్నమాల ప్రభాకర్, సట్ల వెంకన్న, బెతమళ్ళ చంద్రయ్య, ముత్యాల శివకుమార్,నల్ల కిరణ్, పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలి



## వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య

వర్ధన్నపేట నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య పిలుపునిచ్చారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మాదకద్రవ్యాల వినియోగం వల్ల సంభవించే అనర్ధాలపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత తమ ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్నారని తద్వారా కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎక్కడ ఎలాంటి అనుమానస్పద వ్యక్తులు కనిపించిన మాదకద్రవ్యాల వినియోగం గురించి సమాచారం తెలిసిన పోలీసులకు తెలియజేయాలని పోలీసులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సాయిబాబు, మెరుగు రాజు,



పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞ



కాటారం, నవంబర్ 18, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని ఓడిపోలవంచ, దేవరంపల్లిలో అంగన్వాడి ఆధ్వర్యంలో పాఠశాలలో మాదక ద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా మూలంగా పేద ప్రజలు కుటుంబాలు చిన్నభిన్నమవుతు న్నాయని గంగారం సెక్టర్ సూపర్వైజర్ వీణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మాదకద్రవ్యాలు గంజాయి రవాణా మొదలైంటున్నటువంటి అంశాలపై విద్యార్థుల అవగాహన పెంచుకొని నియంత్రించడానికి కృషి చేయాలని కోరారు. గ్రామాలలో గంజాయి క్లోరోహైడ్రేట్ మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తూ అరికట్టడా నికి కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు ఎవరైనా సేవిస్తున్నట్టు కనబడితే విద్యార్థులు వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ వీణ తెలిపారు. ఈ సంద ర్భంగా మాదకద్రవ్యాలను నిరోధకంపై అధ్యాపకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్రీలత రెడ్డి, కమలాదేవి, ప్రభుత్వ ఉపా. ద్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# మాస శివరాత్రి సందర్భంగా కోటగుళ్లలో సత్యనారాయణ వ్రతాలు

## వేదపండితులకు పట్టు వస్త్రాల సమర్పణ సన్మానం



గణపురం రూరల్ నవంబర్18 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వేద పండితులు శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి నాగరాజు కొలనుపాక భద్రం లకు పట్టు వస్త్రాలను బహుకరించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# ఆదివాసీ తెగల సమ్మేళనం ను విజయవంతం చేయాలి

## తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడేం బాబు



తాడ్వాయి నవంబర్ 18మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసి తెగల సమ్మేళనం విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడేం బాబు అన్నారు. మంగళవారం మేడారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ్మక్క-సారాలమ్మ రెండేళ్లకు ఒకసారి జరిగే ఆదివాసీ జాతరలో ప్రతి జాతరకు మేడారం కేంద్రంలో అది ఆదివాసీ తెగల సమ్మేళనం జరపడం ఆనవాయితీగా వస్తున్నదని 2026 జనవరిలో జరిగే సమ్మక్క-సారాలమ్మ జాతర సందర్భంగా జనవరి 7న ఆదివాసీ సంఘాల జాక్ ఆధ్వర్యంలో జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ప్రజలు ఆదివాసీ సంఘాలు తెగల సమ్మేళనంలో పాల్గొనలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వం మేడారంలో సమ్మక్క సారాలమ్మ గుడి నిర్మాణం చాలా ప్రతిష్టాత్మకంగా చెపడుతుంటే కొందరు అధికారులు పనిగట్టుకొని స్థానిక గుడి పూజరులకు మంత్రి సితక్కకు చెడ్డపేరు తెచ్చేవిదంగా జాతరను విఫలం చేసే ప్రయత్నంలో గుడి శిల్పకారులకు బాడ్జ్ నుండి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల ములుగు జిల్లా జాక్ చైర్మన్ దబ్బకట్ల సుమన్, ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏ ఎస్ యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్,మహిళ జిల్లా చైర్మన్ చేలాశమంతకమణి తదితరులు పాల్గొన్నారు.

# మత్తుతో జీవితాలు చిత్తు...

### విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి

గీసుగొండ నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి సూచించారు. నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్ నరేంద్రనగర్ లో జిల్లాస్థాయిలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ వరంగల్ జి.సంధ్యారాణి హాజరై మాట్లాడారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేయాలని,మత్తు పదార్థాలు తెలియకుండానే విద్యార్థుల జీవితంలోకి చాక్లెట్ల, అనేక రూపాలలో వస్తున్నాయని వాటి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని,మత్తు పదార్థాల వల్ల అనారోగ్య సమస్యలతో పాటు కుటుంబంలో సమస్యలు చివరికి జీవితమే లేకుండా పోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని బి.రాజమణి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల మీద ఎంతో నమ్మకంతో తాము పడ్డ కష్టాలు తమ పిల్లలు పడకూడదని ఇంత కష్టం ఉన్నా సరే విద్యార్థులను చదువుకోడానికి పంపిస్తున్నారని, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని




తెలిపారు. మత్తు పదార్థాల వల్ల యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటుందని అన్నారు,ఈ కార్యక్రమానికి నార్కోటిక్ డిపార్ట్మెంట్ నుంచి




సీఐ రవీందర్ హాజరై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్రగ్స్ యొక్క రకాలు వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలు యువత ఏ విధంగా డ్రగ్స్ వల్ల తమ జీవితాలను కోల్పోతున్నదని కొన్ని కేసుల ద్వారా వివరించారు.అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి చేతుల మీదుగా నశాముక్త భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్స్ రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నశాముక్త భారత్ అభియాన్ టీ షర్ట్స్ క్యాప్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీకాంత్, అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుక , మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పావని, అనిరుద్, హేమలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, ఉపాధ్యాయ బృందం,దాదాపు 850 మంది విద్యార్థులు పాల్గొన్నారు.తదనంతరం నశాముక్త భారత్ అభియాన్ ఐదు సంవత్సరాల వేడుకకు సంబంధించి దిల్లీ లోని కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యా రాణి,డిఆర్ఓ,జిల్లా సంక్షేమ శాఖ అధికారి, జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి,జిల్లా ఉపాధి కల్పన అధికారి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి మరియు తదితర జిల్లా అధికారులు పాల్గొని మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి సెల్ఫీ ద్వారా విస్తృతమైన ప్రచారం చేశారు.

## పగడాల పరామర్శ



గీసుగొండ నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యూరో సర్జన్ డా.బోడకుంట్ల ప్రభాకర్,మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ తల్లి ఎల్లమ్మ సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ పార్థివదేహానికి పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.కాళీ ప్రసాద్ రావు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అంతిమయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఆయన వెంట గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవి,మండల ప్రధాన కార్యదర్శిలు చల్ల రాజు,కందికొండ ప్రదీప్,అల్లం కేదరి,మాజీ వైస్ ఎంపీపీ కామనీ భాస్కర్,మెట్టిపల్లి ప్రవీణ్,బొల్లే అశోక్, బొల్లి ప్రభాకర్,లక్క శివ,కంబల ప్రణయ్,కంబల వరుణ్,కంబల కిషోర్, లక్క అశోక్,లక్క భరత్,పోలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

కాటారం, నవంబర్ 18, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర వసతి గృహంలో మండల విద్యాధికారిని డాక్టర్ మౌనిక పర్యవేక్షణలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్సనల్ హైజిన్, పరిసరాల శుభ్రత, హ్యాండ్ వాషింగ్, రక్తహీనత, పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. పిల్లలను పరీక్ష చేసి మందులు పంపిణీ చేశారు. వసతి గృహంలో వంటశాలను, స్టోర్ రూమ్, శానిటేషన్ పరిశీలించారు. విద్యార్థులకు ఇచ్చే ఆహారం పట్ల శుభ్రత , చలికాలంలో ఎప్పటికప్పుడు వేడుక చేసే ఆహారం పదార్థాలు ఇవ్వాలని





అధ్యాపకులకు సూచించారు. మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేకత దినోత్సవ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ మౌనిక, ఎంఎల్ హెచ్పి తిరుపతిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళ ఎంత అసిస్టెంట్ లక్ష్మి, నిర్మల, ఆశా కార్యకర్త లు రాజేశ్వరి, ఎం జి పి హాస్టల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనేదెలా తినేదెలా వెజిట్రబుల్స్



వెంకటాపురం నూగూరు నవంబర్ 18 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురంలో కూరగాయల ధరలు దడ పుట్టిస్తున్నాయ్! కొందామని మార్కెట్కి వెళ్తే..కొండెక్కి కూర్చుంటున్నాయి. మొన్నటిదాకా ఐదు వందల రూపాయలకే నిండిపోయే బ్యాగ్ ఇప్పుడు వెయ్యి రూపాయలు పెట్టినా వెలవెలబోతోంది. నెలరోజుల ముందువరకు నిగనిగలాడుతూ ఇంటికొచ్చిన వెజిటబుల్స్ ఇప్పుడు ట్రబుల్స్ క్రియేట్ చేయడంతో సామాన్యుడు చిన్నబోతున్నాడు. కొనేదెలా తినేదెలా అంటూ వర్రీ అవుతున్నాడు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో కూరగాయల దిగుబడి ఎక్కువగా ఉండి రేట్లు తక్కువగా ఉంటాయ్. ఈ ఏడాది పరిస్థితి రివర్స్ అయ్యింది. వరుస వర్షాలు, మొంథా తుఫాన్ ఎఫెక్తో కూరగాయల దిగుబడి భారీగా తగ్గింది. అలాగే రవాణా మార్గాలకు ఆటంకం కలుగడం, రవాణా ఖర్చులు పెరగడంతోనూ మార్కెట్లకు కూరగాయల దిగుమతులు తగ్గుతున్నాయి. ఇటు కొత్త పంట చేతికి అందడానికి సమయం పట్టడంతో మార్కెట్లో కొరత ఏర్పడుతోంది. ఫలితంగా కూరగాయల ధరలు మండుతున్నాయ్.పాత-కొత్త రేట్లకు మధ్య తేడాని ఓసారి చూద్దాం.తుఫాన్కి ముందు టమటా 30 నుంచి 40 రూపాయలుండేది. ఇప్పుడు 80 నుంచి 100 రూపాయలు పలుకుతోంది. ఆకు కూరలు ఏవైనా తుఫాన్కి ముందు కట్ట 30 నుంచి 40 రూపాయలుంటే ఇప్పుడు 80 నుంచి 100 రూపాయలుంది. అప్పుడు గోరు చిక్కుడు 30 నుంచి 40 రూపాయలుంటే ఇప్పుడు 60 నుంచి 65 రూపాయలకు పెరిగింది. ఇకప్పుడు 30 నుంచి 40 రూపాయలకే ఇంటకొచ్చే బెండకాయ ఇప్పుడు హాఫ్



సెంచరీ దాటేసింది. 40 నుంచి 45 రూపాయలుండే బీరకాయ ఇప్పుడు 70 నుంచి 80 పెడితేగానీ సంచిలోకి రానంటోంది.కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామాన్య జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 500లతో కూరగాయలు కొనుగోలు చేస్తే చిన్న కుటుంబానికి సైతం వారం రోజులు రావట్లేదంటున్నారు. మొత్తంగా పేద, సామాన్యులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సబ్సిడీపై కూరగాయలు అందించడానికి చర్యలు



తీసుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## బాల్యవివాహాలు, మాదకద్రవ్యాలపై కళాజాత




కాటారం, నవంబర్ 18, మేజర్ సూర్య న్యూస్:భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిపిఆర్ఓ ఆదేశాల మేరకు సోమవారం కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో బాల్యవివాహాలు, మాదకద్రవ్యాలపై కళాజాత నిర్వహించారు.చైల్ వెల్ఫేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, సఖి టోల్ ఫ్రీ నెంబర్ 181 ల గురించి వివరించారు. మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ సేవించి యువత పెడదారి పడుతున్నారని పేర్కొన్నారు. మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న హత్యలు, నేరాలు వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాల్య వివాహాలు, చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలుపై భరోసా టీమ్ అవగాహన కల్పించారు. సాంస్కృతిక కళాకారుల బృందం శిరీష, సుమలత, రాధిక, మహేందర్ , కమ్మల ప్రవీణ్ కుమార్, నాగమణి, స్వాతి, మధుబాబు, కుమార్ బృందం వారి చేత పాటల రూపంలో చదువు విలువ, మత్తులో యువత పడే బాధలు చక్కగా వివరించారు. డిహెచ్ఈడబ్ల్యు అనూష మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు బాల్యవివాహాల వలన జరుగు అనర్థాల గురించి అర్థమయ్యే విధంగా వివరించారు.జిల్లా చైల్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ గుర్రం తిరుపతి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా విద్యా, వైద్యం, ఆర్థికంగా సంబంధించిన అవసరాలు ఎలా పొందాలో వివరించారు.

ఎన్జీఓ మెంబర్ శ్రీలత, సఖి మెంబర్ మాధవి 181 టోల్ ఫ్రీ నెంబర్ అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్ , వైస్ ప్రిన్సిపాల్ మాధవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య , నాగమణి, సంపత్, స్వప్న, సంతోష్, గోపాలకృష్ణ, వెంకట్రామిరెడ్డి, రాజు, కోచ్ వెంకటేష్ , ఏఎన్ఎం ప్రీతి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ కరపత్రం ఆవిష్కరణ



ములుగు, నవంబర్ 18, మేజ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ కరపత్రాన్ని పూర్వ పీడీఎస్యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కామ్రేడ్ గంగుల దయాకర్ హాజరై, ఈనెల 29వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విప్లవాభిమానులు, సిపిఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి వారసులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. పోడు భూములతో సహా సుమారు 10 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేసిన చరిత్ర చంద్ర పుల్లారెడ్డిదేనని ఆయన పేర్కొన్నారు. కరపత్ర ఆవిష్కరణలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి సాంబన్న, పివైఎల్ నాయకులు మద్దెల చిరంజీవి, ఆర్టీసీ కార్మిక సంఘ నాయకుడు యాకన్న, కుర్రి ఐలన్న, రాజన్న, పి.ఓ.డబ్ల్యూ నాయకురాలు కామ్రేడ్ ఝాన్సీ, కవితక్క, జయ, స్వరూప, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా మంత్రి దుద్దిళ్ళ

### అనారోగ్య బాధిత మహిళకు 1,15,000 రూపాయల ఎల్ఓసి



మల్హార్, నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : మంథని నియోజకవర్గంలోని మల్హార్ రావు మండలం రుద్రారం గ్రామానికి చెందిన కమ్మల స్వరూప అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు విన్నవించగా స్పందించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా లక్షా పదిహేను వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసిని మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం 1,15,000 ల ఎల్ఓసి మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు కమ్మల స్వరూప కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు రత్న అవార్డు కు దరఖాస్తుల ఆహ్వానం

### ఈ నెల 20వ తేదీ వరకు గడువు

గీసుగొండ నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): ఏషియన్ పిజిపిఆర్ సొసైటీఫర్ సస్టేనబుల్ అగ్రికల్చర్,తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో అభ్యుదయ రైతులకు అందజేసే రైతురత్న అవార్డుకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి పి.హరి ప్రసాద్ బాబు తెలిపారు.సుస్థిర, సమీకృత,వినూత్న వ్యవసాయ,ఉద్యాన పంటలసాగు, సేంద్రీయ,వాతావరణ స్నేహపూర్వక వ్యవసాయం చేస్తూ విశిష్టమైన సేవలు అందించిన రైతులు ఈ పురస్కారానికి ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం సభ్యులు పరిశీలించి ఉత్తమ రైతులను ఎంపిక చేసి తుది జాబితాను ఏషియన్ పిజిపిఆర్ సొసైటీకి అందిస్తుందన్నారు. పురస్కారాలను మహా కిసాన్ మేళా -2025 సందర్భముగా డిసెంబర్ 3,4 తేదీలలో హైదరాబాద్ లోని కన్హాశాంతి వనంలో రైతులకు ప్రదానం చేస్తారని అన్నారు.ఆసక్తిగల అభ్యుదయ రైతులు దరఖాస్తు ఫారం నింపి ఈనెల 20తేది లోగా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## సిపిఐ పార్టీ బస్సు యాత్రను జయప్రదం చేయండి




గోవిందరావుపేట, నవంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య): సిపిఐ పార్టీ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పార్టీ నేతలు మంగళవారం పిలుపునిచ్చారు. మండలంలోని చల్వాయి గ్రామంలో మంగళవారం సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశం వడి సారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజద్ పాష మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంలో శత జయంతి ఉత్సవాల పేరుతోని జరుగుతున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. అందులో భాగంగా ఈనెల 20న ములుగు జిల్లా కేంద్రంలోకి వస్తున్న సిపిఐ పార్టీ బస్సు జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు ముత్యాల రాజు, మహేష్, వేల్పుల శ్రీనివాస్, వెంకటస్వామి, యస్ నాగరాజు, బండి బిక్షపతి, అలుగం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ విస్తరణ టార్గెట్ రీచ్ కాకపోతే చర్యలు తీసుకుంటాం

### తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

### జనగామ జిల్లా లో ఆయిల్ పామ్ తోటల పెంపకం పై జంగా రాఘవ రెడ్డి సమీక్షా సమావేశం



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: ఆయిల్ పామ్ విస్తరణ టార్గెట్ రీచ్ కాకపోతే చర్యలు తీసుకుంటామని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం అయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని నర్సరీ ఆవరణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పై ఆయిల్ ఫెడ్ మేనేజర్, ఫీల్ ఆఫీసర్స్, పీ ఎం ఓ లతో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక దృష్టి పెట్టిన విషయం ను గుర్తు చేస్తూ ఆయిల్ పామ్ తోట ల సాగు విస్తరణ పెంచాలని ఆదేశించారు. సాగు విస్తరణ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫీల్ ఆఫీసర్స్ ఉదయం 7 గంటలకే ఫీల్ లో ఉండాలని, నవంబర్ నుంచి మార్చి వరకు స్పెషల్ డ్రైవ్ కింద సాగు విస్తరణ కోసం అన్ని స్థాయి ల అధికారులు లెగ్ వర్క్ చేయాలని సూచిం చారు. ఇప్పటికే పామాయిలు సాగు పై రైతు లోకం లో విస్తృత ప్రచారం అయిందని, రైతులను అయిల్ ఫెడ్ ఎఫ్ఓ, పీఎంఓ లు ప్రతి రోజు రైతుల దగ్గరికి వెళ్లి అవగాహన కల్పిస్తే సులభం గా టార్గెట్ రీచ్ అవుతామని అన్నారు. సమీక్షా సమావేశం లో ఓపిడి ఇన్ ఛార్జి మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, జిల్లా ఆయిల్ ఫెడ్ కో ఆర్డినేటర్,ఫీల్ ఆఫీసర్స్ , పీ ఎం ఓ లు పాల్గొన్నారు.




# శీతాకాలంలో డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలి

### నిద్రమత్తుతో డ్రైవర్లు వాహనాలు నడపరాదు

### పోలీసుల సూచనలు పాటించాలని అందరిని విజ్ఞప్తి చేస్తున్నాం

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్



ములుగు క్రైమ్, నవంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లాలో రాత్రి, తెల్లవారుజామున తీవ్రమైన పొగ మంచు ఏర్పడుతోంది. దీనివల్ల రహదారులపై రోడ్డు మార్గం 10-20 మీటర్లకే పరిమితమవుతూ, వాహనాలు ఒకదానికొకటి చూడక ఢీకొనే సంఘటనలు పెరుగుతున్నాయి. దీనికి తోడు డ్రైవర్లు నిద్రలేమితో వాహనాలు నడపడం, అలాగే కొంతమంది తమ వాహనాలను ప్రధాన రహదారులపై ఎలాంటి లైట్లు లేదా రిఫ్లెక్టివ్ గుర్తులు లేకుండా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవలి జరిగిన సంఘటనలు పరిశీలించినప్పుడు ఇవే ప్రధాన కారణాలుగా బయటపడ్డాయని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ శీతాకాలంలో ప్రజలు పాటించాల్సిన విస్తృత సూచనలు ఈ క్రింద వెల్లడించారు పొగ మంచుతో కూడిన వాతావరణంలో డ్రైవర్లు పాటించవలసిన జాగ్రత్తలు అవసరం లేని ప్రయాణాలు మానుకోండి. పొగ మంచు అత్యధికంగా ఉన్న సమయాల్లో (ఉ. 4 గంటల నుండి 8 గంటల వరకు, రా. 10 గంటల తరువాత) ప్రయాణాలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి.హెడ్లైట్లు తప్పనిసరిగా లో బీమ్లో ఉంచాలి హై బీమ్ పొగ మంచులో ప్రతిబింబించి మరోవైపు మనముందున్న రహదారిని కనబడకుండా చేస్తుంది. ఫాగ్ లైట్లు ఉంటే వాటిని ఉపయోగించాలి ఇవి రహదారికి తక్కువ ఎత్తులో వెలుగునిస్తూ ముందున్న భాగాన్ని స్పష్టంగా కనిపించేలా చేస్తాయి.సేఫ్టీ డిస్టెన్స్ పాటించాలి ముందున్న వాహనం నుండి సాధారణ కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం పాటించాలి.ఆకస్మిక బ్రేకులు వేయకుండా ఉండాలి. బదులుగా నెమ్మదిగా, తక్కువ వేగంతో డ్రైవింగ్ చేయాలి. స్టే ఇన్ లైన్ డ్రైవింగ్ రోడ్ మార్కింగ్ లైన్స్ కనబడకపోయినా రహదారి అంచులను అనుసరిస్తూ డ్రైవింగ్ చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి. ప్రయాణ సమయంలో నిరంతరం హాజర్డ్ లైట్లు ఆన్ చేయడం ఇతర డ్రైవర్లను గందరగోళానికి గురిచేస్తుంది.నిద్రపోకుండా వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మద్యం సేవించి డ్రైవింగ్ చేసినంత ప్రమాదకరం. రాత్రిపూట దీర్ఘదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు ప్రతి 2 గంటలకు 10 నిమిషాలు తప్పనిసరిగా విరామం తీసుకోవాలి.తీవ్రమైన అలసట, కళ్లెదురుగా మసకగా కనిపించడం, తరచుగా ఆవులింతలు ఇవి నిద్రలేమికి సంకేతాలు. ఈ పరిస్థితుల్లో వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకోవాలి .రహదా రులపై వాహనాలు నిలిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రధాన రహదారుల మధ్యలో వాహనాలు పార్క్ చేయరాదు.పాదచారులు, బైక్ రైడర్లకు సూచనలురాత్రి సమయంలో నల్లటి బట్టలు ధరించడం మానుకోండి. వేరే వాహనాలకు కనిపించడంలో ఇబ్బంది కలుగుతుంది.బైక్లపై రిఫ్లెక్టివ్ జాకెట్లు, హెల్మెట్ పై రిఫ్లెక్టివ్ స్టికర్లు తప్పనిసరిగా ఉపయోగించాలి. రహదారిని దాటేటప్పుడు రెండు వైపులా జాగ్రత్తగా పరిశీలించి దాటండి, ఆకస్మికంగా రోడ్డుపైకి రావద్దు.జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు జిల్లాలోని ప్రధాన రహదారులపై రాత్రి ప్రత్యేక నైట్ పెట్రోలింగ్ బృందాలను నియమిస్తున్నారు.పొగ మంచు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపడుతున్నారు.ప్రమాదకర ప్రదేశాల్లో స్పీడ్ కంట్రోల్ డ్రైవ్స్, డ్రంక్ డ్రైవ్, ఓవర్స్పీడ్ చెక్కింగ్ మరింత ముమ్మరం చేయబడుతున్నాయి.రహదారిపై నిలిచిన, చెడిపోయిన వాహనాలను వెంటనే తొలగించే చర్యలు తీసుకోమని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు.పోలీసులు చేపడుతున్న చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత కీలకం. ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. శీతాకాలం మొత్తం ఈ సూచనలు కచ్చితంగా పాటించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం అని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ తెలిపారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కోసమే ఉచిత చేప పిల్లల పంపిణీ

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యం
- మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయాలనే సంకల్పం తోనే ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం
- గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 123 కోట్లతో చేప పిల్లల పంపిణి
- నవాబ్ పేట రిజర్వాయర్ లో 5 లక్షల 10 వేల చేప పిల్లలను విడుదలకు శ్రీకారం
- నవాబ్ పేట లోనీ కోదండ రామస్వామి ఆలయం సందర్శన





లింగాలఘణపురం నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నవాబ్ పేట లోనీ రిజర్వాయర్ మొట్ట మొదటి సారి గోదావరి జలాలతో మత్తడి పోసింది. నియోజకవర్గంలోని ముదిరాజ్ లు, గంగపుత్రలు చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా బలపడాలి అనీ రిజర్వాయర్లలో వదిలే చేప పిల్లల సైజ్ పెద్దగా ఉండాలని, 6 నెలలలో కిలో సైజ్ వచ్చే విధంగా ఉన్న చేప పిల్లలను మాత్రమే విడుదల చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.లింగాల ఘనపూర్ మండలం నవాబ్పేట రిజర్వాయర్ లలో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మత్స్య సహకార సంఘం సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేశారు.అంతకు ముందు నవాబ్ పేటలోని కోదండ రామస్వామి ఆలయాన్ని సందర్శించి రాములవారిని వారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ అభివృద్ధికి 1 కోటి 3లక్షల ప్రతిపాదనల పురోగతి పై ఆలయ ఈవోతో చర్చించారు. కోదండరామస్వమి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధిక రిజర్వాయర్లు ఉన్నాయని వాటిల్లో చేపల పెంపకానికి అనువుగా ఉంటాయని ఈ అవకాశాలను మత్స్య సహకార సంఘాలు, మాదిరాజ్, గంగపుత్రులు సద్వినియోగం చేసుకో వాలని సూచి ంచారు.



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మత్స్య కారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, వారి ఆర్థిక స్థితిని మెరుగు పర్చాలనే ఉదేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 123 కోట్లతో ఉచిత చేప పిల్లలను పంపిణి చేస్తోందని అన్నారు.ఒకప్పుడు ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి చేపలు వచ్చేవని కానీ ఇప్పుడు మనమే ఇతర రాష్ట్రాలకు చేపలు ఎగుమతి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను స్థానిక ముదిరాజ్, గంగపుత్ర, మత్స్య సహకార సంఘాల సభ్యులే పెంపకాన్ని చేపట్టాలని కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల నష్టపోతారని సూచించారు. సంఘంలోని సభ్యులే చేపలు పట్టి అమ్మడం ద్వారా అధిక లాభాలను పొందుతారని అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల కాలువల నిర్మాణం, మారమ్మత్తుల ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలు వెళ్తున్నాయని అన్నారు. మరి ముఖ్యంగా నవాబ్ పేట రిజర్వాయర్ మొట్ట మెదటిసారి గోదావరి జలాలతో మత్తడి పోయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నియోజకవర్గంలో గోదావరి జలల ద్వారా పంటల దిగుబడి కూడా పెరిగిందని అన్నారు. లింగాల ఘనపూర్ మండలంలోని రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అలాగే నవాబ్ పేట మత్స్య సహకార సంఘానికి కమ్యూనిటీ హాల్, ప్రధాన రహదారి నుండి రిజర్వాయర్ వరకు సిసి రోడ్డు పనులకు 15రోజులలో మంజూరు ఇస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డీ, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, మాజీ మార్కేట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు,ఆర్డివో, డిఎఫ్ఓ, ఇతర అధికారులు, ఆయా మాడలాల నాయకులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం వాకర్స్‌కు టీ షర్టులు బహుకరణ



గూడూరు నవంబర్ 18 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలోని అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ మంగళవారం రోజున అబ్దుల్ కలాం వాకర్స్ కు 44 బూట్లు 20 టీ షర్టు సుమారుగా 30 వేల రూపాయలు వస్తువులను అందజేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా అబ్దుల్ కలాం అసోసియేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అనంతరం వాంకుడోత్ కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ మా అబ్దుల్ కలాం వాకర్స్ కు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ శ్రీ గౌరవ అధ్యక్షులు ఎండి ఖాసిం అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, ప్రధాన కార్యదర్శి ముక్తావరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, ఇంకా లక్ష్మయ్య, కోశాధికారి బత్తుల శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ సారయ్య, కన్న వెంకన్న, పేరాల రాము, యాదగిరి,తోట కన్న, బట్టు సారయ్య,ఐలబోయిన వీరయ్య, కరీం పాషా, రాజు అమురు, మంగ్య నాయక్, దేవన్న,శ్రీపాల్ రెడ్డి వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే







లింగాలఘణపురం నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండల కేంద్రం నవాబ్ పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం దాదాపుగా పూర్తి కావడంతో ఇంటి యజమానిని అభినందించి 5 వేల రూపాయలను బహుమానంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, మర్కేట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, బుషిగంపల ఆంజనేయులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మాదక ద్రవ్య నిర్మూలనకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి, నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలు దుర్వినియోగ నివారణ,వినియోగం తగ్గించే కార్యక్రమం నిర్వహించి ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై యువత,విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే విలువైన జీవితం కోల్పోవాల్సి వస్తుందన్నారు.మన సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలలో మాదకద్రవ్యాల వాడకం ఒకటని అన్నారు.పలు అంశాలపై అవగాహన కల్పించారు.సమాజం కోసం పాటు పడాలని సూచించారు. కార్య క్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు జ్యోతి, స్వాతి, పూజిత, సాయికృష్ణ,సురేష్,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకయ్య తదితరులు పాల్గొన్నారు.









# మాజీ మంత్రికి బిఆర్ఎస్ నేతల ఘన స్వాగతం



మరిపెడ,నవంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):జిల్లా పర్యటన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరిపెడ మండలం బీచ్ రాజ్ పల్లి గ్రామంలోని మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు స్వగ్రాహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్,మాజీ ఎంపీ మాలోత్ కవిత,మండల బిఆర్ఎస్ నాయకులు ఆయనకు పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం





లింగాలఘణపురం నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాల ఘనపురం మండలం మాణిక్యపురం గ్రామంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ఇటీ వల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దిడిగం ఆంజనేయులు ని పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివకుమార్, మాజీ మార్కె ట్ డైరక్టర్ బుషీగంపల ఆంజనేయులు,గ్రామ పార్టీ ప్రతినిధులు ఉన్నారు.

# జాతీయ స్థాయి చెస్ పోటీలకు విద్యార్థి ఎంపిక






దంతాలపల్లి, నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన గుండగాని భవాని - సతీష్ దంపతుల కుమార్తె శివాంశిక పదవ తరగతి చదువుతుంది. హైదరాబాద్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఈనెల 15 16 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచి,డిసెంబర్ లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. తల్లిదండ్రులు భవాని - సతీష్ లతో పాటు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# హనుమాన్ దేవాలయంలో మఖరతోరణ స్థాపన



ఇనుగుర్తి, నవంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం మఖరతోరణ స్థాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతంగా పూర్తి చేశారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని మహోత్సవంగా జరుపుకున్నారు. గ్రామ అభ్యున్నతి, మంచి సంఘ సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షిస్తూ భక్తులు సంప్రదాయ పద్ధతుల ప్రకారం పూజలను నిర్వహించారు.ఈ మఖరతోరణ స్థాపనకు ప్రధాన దాతగా భుక్య శోభన్‌బాబు ముందుకు రావడంతో గ్రామ ప్రజల్లో విశేష ఆనందాన్ని కలిగించింది. ఆలయ అభివృద్ధి, గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న సేవా నిబద్ధతను గ్రామ పెద్దలు ప్రశంసించారు. శోభన్‌బాబు ప్రతి గ్రామోత్సవం, సామాజిక కార్యక్రమంలో ముందుండే వ్యక్తిగా, అయ్యగారిపల్లి గ్రామ యువతకు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.ఆలయ పూజారి ఫణి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి, గ్రామ ప్రజలకు స్వామి దివ్య ఆశీర్వచనం అందించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రత్యేక అతిథులు, మహిళలు పాల్గొన్నారు.

# మంచి మనసున్న మా మేడం

## - ఐక్యతండ ఎంపీపీఎస్ హెచ్ఎం రజిత



కొడకండ్ల నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని ఐక్యతండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎంపీపీ ఎస్ స్కూల్ హెచ్ఎం రజిత తన మంచి మనసుతో విద్యార్థులకు తన సొంత పైసల తోటి అందరికీ బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థికి ఒక్కొక్క బాటిల్ అందజేసి తన యొక్క మంచి మనసును చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి తండావాసులు చాలా సంతోషం వ్యక్తం చేసి మేడమ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వన్య, జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజులు దుండి సోదరులు

## - దంతాలపల్లి మండలంలో మానవతా హస్తం
## - పేద కుటుంబాలకు చేయూత



దంతాలపల్లి, నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామ శివారులోని గ్రామాల్లో చనిపోయిన పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేస్తూ... పేదల మనసులు గెలుచుకున్న దుండి సోదరులు.మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పరిధిలోని నిదానపురం గ్రామంలో మానవతా విలువలను సజీవంగా నిలబెట్టిన వారు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు,ఆయన సోదరుడు దుండి సైదులు. తమ తండ్రి కీ.శే. దుండి వీరస్వామి జ్ఞాపకార్థంగా ఈ ఇద్దరు సోదరులు ప్రతి ఏడాది చనిపోయిన పేద కుటుంబాలకు చేయూతగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన బత్తిని ఉప్పలయ్య తండ్రి పేరు వెంకటయ్య ముదిరాజు కుటుంబానికి క్వింటా సన్న బియ్యం వారి కుమారుడు బత్తిని యాకస్వామి,మృతుని భార్య శైలజ కుటుంబ సభ్యులకు అందజేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యాన్ని కల్పించారు.ఇప్పటి వరకు తమ తండ్రి పేరుమీద 585 మందికి పైగా ఆర్థిక సహాయం, బియ్యం మరియు అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం ద్వారా గ్రామస్థుల ప్రశంసలు పొందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జీవితాంతం పేద కుటుంబాలకు తోడుగా ఉండడం మా ధర్మం అని దుండి సోదరులు తెలిపారు. సామాజిక సేవలో వీరి సేవా పథం దంతాలపల్లి మండలంలో మహబూబాబాద్ జిల్లాలో ఆదర్శంగా నిలుస్తోంది.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం తరపున మోర వెంకటయ్య ,పోల్ దాస్ యాకన్న,బత్తిని యాకన్న,బత్తిని రాములు,మోర ఉపేందర్,మోర సమ్మయ్య,మోర సోమేష్,గుంటక ఉమేష్,మోర మంగమ్మ,మోర దుర్గ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ
## -సీఐ రవి కుమార్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 18. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గార్ల బయ్యారం సీఐ రవి కుమార్ అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ సర్కిల్ రహదారి పై నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు,యువత బంగారు భవిష్యత్తును మాదక ద్రవ్యాలు నాశనం చేస్తున్నాయన్నారు. 25 ఏళ్లలోపు యువతే అధికంగా మత్తుకు బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు,యువతీ యువకులు,మండల ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ఎస్ఐలు తిరుపతి, మైబుభి అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో దీపిక, యంఈఓ దేవేంద్ర చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం ఒత్తిడిని తగ్గిస్తుంది
## - వైద్యాధికారి డాక్టర్ కవిత








దంతాలపల్లి,నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య):విద్యార్థులలో స్ట్రెస్ మేనేజ్మెంట్ అవేర్నెస్ క్యాంపెయిన్ (చదువు ఒత్తిడి భారము )లో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో ఎంజెపి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు పై ఒత్తిడి, భారాన్ని తగ్గించే చక్కని సాధనం వ్యాయామం అన్నారు.వ్యాయామంతో ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ యోగ, వ్యాయామం చేయాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సునీల్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ,ఎస్టీ హాస్టల్ ప్రిన్సిపాల్ నాగరాజు,ఎంజెపి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిస్టర్ కళావతి,కవిత,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అత్యున్నత వైద్యసేవలు
## - డాక్టర్ సుధీర్ రెడ్డి






బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 18. పిల్లలు, మహిళలకు జిల్లాలోనే అత్యున్నత వైద్యసేవలు వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్ అందిస్తున్నదని వెన్నెల చిల్డ్రన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం బయ్యారం ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సందర్శించి జర్నలిస్ట్ ప్రతినిధులను కలిసి ఆరోగ్యసమస్యలపై ముచ్చటించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హాస్పిటల్ ప్రారంభించి 100 రోజులు అయిందని అన్నారు.ఆసుపత్రి లో పీడియాట్రిక్ మల్టీస్పెషాలిటీ (శిశు సంరక్షణ), పెరినాటల్ కేర్ (గర్భిణీ వైద్య సేవలు)వెన్నెల చిల్డ్రన్స్ అత్యుత్తమ వైద్య సేవలను విస్తరించడంలో మహబూబాబాద్ పట్టణంలో నమ్మకమైన వైద్యసేవలను అందిస్తున్నదని,ఈ నూతన సౌకర్యాలను, అధునాతన పీడియాట్రిక్, నియోనాటల్, మండల ప్రజలు మా సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ప్రధానంగా పిల్లలు, మహిళలకు 24/7 గంటలు అత్యవసర సేవలు అందించనున్నట్లు తెలిపారు. మా ఆసుపత్రి లో డైరెక్టర్ డాక్టర్ జోష్నా రెడ్డి మా హాస్పిటల్ ఎల్లప్పుడూ మహిళలు, పిల్లల సంరక్షణలో అత్యున్నత ప్రమాణాలకు సేవలకు కట్టుబడి ఉందని,వైద్య ప్రమాణాలు మరింత బలోపేతం చేయడానికి తోడ్పాటును అందిస్తుంది అని తెలిపారు. కార్పోరేట్ వైద్యంలా జిల్లా లో వెన్నెల ఆసుపత్రి సామాన్య ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించడానికి వీలు కల్పిస్తుందన్నారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ తనిఖీ చేసిన ఎంపిడిఓ





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 18 : మండలంలో హాస్టల్స్ మెనూ ప్రకారం అమలుపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం ఏకలవ్య మోడల్ స్కూల్ ను ఎంపిడిఓ దీపిక తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతి గదులు పరిశీలించి విద్యార్థినీల సమస్యల గురించి ఆరా తీశారు.హాస్టల్లో ఉన్న వంటగదిని,వంట సరుకుల,స్టోర్ రూమ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా వంట సరుకుల వంట నాణ్యతను, విద్యార్థులు భోజన హాలును పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు.నాణ్యతలేని సరుకులను వంటకు ఉపయోగించొద్దని నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను వంట చేసే నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.భోజన సమయంలో విద్యార్థులతో భోజనం నాణ్యత గురించి తెలుసుకున్నారు. హాస్టల్ గదులు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాల తనిఖీలో ప్రిన్సిపాల్ అశోక్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

ఇనుగుర్తి, నవంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపు మేరకు హాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయడానికి మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడు అధ్యక్షుడు నాగేల్లి సుధీర్ బాబు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆశోద భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాం గ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతో న్మాద సంస్థల మనువాద,ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలని లక్ష్యంతో భారత రాజ్యాంగం పై వివిధ రూపాల్లో దాడులు చేస్తున్నారని, రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని, దేశ



అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సనాతనం పేరుతో షూ విసిరేయాలని ప్రయత్నించాడని, ఈ ఘటన మరువక ముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్‌ను కులం పేరుతో వేధించి తన మరణానికి కారణమైనారు అలాంటి వారిని వెంటనే శిక్షించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం పోరాడేది సీపీఐ

- గౌరవెల్లి, దేవాదుల ప్రాజెక్టులపై నిర్లక్ష్యం!
- ఛలో ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి
- సీపీఐ పార్టీకి 100 యేండ్ల ముగింపు ఉత్సవాలు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

భీమదేవరపల్లి, నవంబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): పేద, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కొమరం భీమ్ జిల్లా జోడేఘాట్ నుంచి 15న ప్రారంభమైన బస్సు జాతా ర్యాలీ మంగళవారం ముల్కనూర్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 1925లో కాన్పూర్‌లో ఆవిర్భవించిన సీపీఐ పేదల, కార్మిక, కర్షక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పలు ఉద్యమాలు జరిపిందని గుర్తుచేశారు. పేదల సమస్యల పరిష్కారం, కార్మిక హక్కుల సాధనకు సీపీఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వ పాలనలో రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని, దేశంలో పేదరికం నిర్మూలించిన ఏకైక రాష్ట్రం కేరళేనని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నచోట ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. స్థానిక అంశాలపై మాట్లాడుతూ.. గౌరవెల్లి, దేవాదుల ప్రాజెక్టులపై అధికారుల నిర్లక్ష్యం ఉందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపాలని సూచించారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లా భద్రాచలంలో జరగనున్న సీపీఐ 100 ఏళ్ల ముగింపు సభకు బడుగు బలహీన వర్గాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంచాల రమాదేవి పాల్గొన్నారు.







# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న**





నెల్లికుదురు నవంబర్ 18మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థులకుచదువుతోపాటు మానసిక శారీరక వ్యాయామాలపైఅవగాహన కల్పించాలనిమండల ప్రత్యేక అధికారి మరియన్న అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ఆదేశాలమేరకు మంగళవారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను, తెలంగాణఆదర్శ పాఠశాల, షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న,స్థానిక తహసిల్దార్ చందానరేష్, డా.రమ్య సందర్శించిన అనతరం అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి,పాఠశాలలో అందిస్తున్న విద్యా,వసతి,భోజన సదుపాయాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.అలాగేమానసిక ఆరోగ్య,క్రీడలు, వ్యాయామంలాంటి తదితర అంశాలపైవిద్యార్థులకు నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు. చలికాలంలో వ్యాధులు ప్రబలకుండానీటిపరిశుభ్రతపాటించడం, పాఠశాలలో నీరు నిల్వ ఉండనివ్వకపోవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.డెంగ్యూ,మలేరియా, వైరల్ ఫీవర్, విరేచనాలు,టైఫాయిడ్ వంటి వ్యాధులు నివారించవచ్చని విద్యార్థులకు వివరించారు.అలాగే,జ్వరం,వాంతులు,విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ సుమలత,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొసిడింగ్ కాపీ చూపెడితే ముక్కు నేలకు రాస్తా

**- మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు**



చెన్నారావుపేట నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలో జరుగుతున్న ఏ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డురామని మాజీ సర్పంచ్ హంస విజయ రామరాజు అన్నారు. సిద్దేశ్వర ఆలయంలో వృద్ధుల సంక్షేమం సంఘ భవనం కోసం ఎమ్మెల్యే మాధవరెడ్డి దగ్గరికి వెళ్లినది వాస్తవం కాదా అన్నారు. ఇప్పుడు వారు మాట మార్చి కమ్యూనిటీ హాల్ పేరుతో కొత్తగా డ్రామాలు ఆడుతున్నారు. 17న కమిటీ హాల్ నిర్మాణం కోసం ప్రొసీడింగ్ వచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రొసీడింగ్ కాపీలను ప్రజలకు చూపించాలి. ప్రొసీడింగ్ కాపీలను చూపిస్తే ముక్కు నేలకు రాస్తాం. ప్రొసీడింగ్ కాపీలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. అంతేకాదు గ్రామంలో స్మశాన వాటిక అధ్వానంగా మారింది,సెంట్రల్ లైటింగ్, వీధుల్లో లైటింగ్ లేదు,గత రెండు సంవత్సరాలుగా మినరల్ వాటర్ ప్లాంట్ మూతపడిన పట్టించుకునే వారు లేరని, సైడ్ కాలువలు అద్వానంగా మారాయన్నారు. సిద్దేశ్వరాలయంలో ఎలాంటి ప్రైవేటు భవన నిర్మాణాలు చేపట్టిన ప్రజలు ఊరుకోరుఅని హెచ్చరించారు . ప్రజలు కావలసిన మినరల్ వాటర్ ప్లాంట్ తెరిపించండి అని దుయ్యపట్టారు

# అణగారిన సమాజానికి దిక్సూచి అందెశ్రీ

- అందెశ్రీ జీవితం భావితరాలకు ఆదర్శనీయం
- జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి రాజేంద్రప్రసాద్



మహబూబాబాద్ నవంబర్18మేజర్ న్యూస్ (సూర్య): బడిలో చదువుకున్న పాఠాలు,జీవితం నేర్పిన గుణపాఠాలతో అణగారిన వర్గాల సమాజానికి దిక్సూచి అయ్యారని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వికాస్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, విశ్వ కవి అందెశ్రీ సంస్మరణ సభ వికాస్ కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షుతన జరిగింది.ముందుగా అందుశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి పాఠశాలలో పాటను దిద్దుకున్న సహజ కవి అందెశ్రీ,పరిసరాలలోని పరిణామాలను పరిఢివిల్లిన ప్రజాకవి ఆయన,పసితనం నుంచి పశువుల కాపరిగా పనిచేసినా, రోజు రోజువారి కూలిగా ,తాపీ మేస్త్రిగా శ్రమించిన మనస్సు మాత్ర పాటల వైపు పరిభ్రమించేదని అన్నారు.అందెశ్రీ జీవితం భావితరాలకు ఆదర్శనీయమని ప్రతి విద్యార్థి ఆయనను జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయాలకు మెట్టుగా ఉపయోగించుకోవాలని అన్నారు.తెలంగాణ ఉద్యమ కారుడు,కవి, రచయిత కొమిరె వెంకన్న, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ, కళాకారుల బృందం జబర్దస్త్ రాజమౌళి, బండ వెంకన్న, దర్శనం యుగంధర్, మిట్టకోల భరత్, దేశెట్టి ప్రవీణ్, అశ్విని, కీర్తి తెలంగాణ సంస్కృతిక రథ సారధి, కళాకారులు, గాయకులు పాల్గొని అందెశ్రీ ని గుర్తు చేసుకుంటూ చక్కటి గేయాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వీరయ్య, అధ్యాపకులు రవీందర్, యాకన్న, సారంగం,బిక్షపతి, నాగరాజు, రమేష్, మధు, రఘు, సునీత, రాజేశ్వరి, నరేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

- గెలుపు గుర్రాలు ఎవరో గుర్తించండి పోటీలో నిలబెట్టండి
- ప్రచారానికి నేను వస్తా
- కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం
- టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

కమలాపూర్ నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపు గుర్రాలను గుర్తించి పోటీలో నిలబెట్టాలని తానే స్వయంగా ఎన్నికల ప్రచారానికి వస్తానని కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులకు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. మంగళవారం మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు బల్మూరి వెంకట్ తో హైదరాబాదులోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికలు వస్తున్న సమయంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో ఆయన అనుచరులు సమావేశం అవడం మండలంలో హాట్ టాపిక్ గా మారింది. వచ్చేవి సర్పంచ్ ఎన్నికలు కానుండంతో పార్టీ గుర్తులు ఎలాగూ ఉండవు కాబట్టి పోటీకి సిద్ధంగా ఉండండి అని పరోక్షంగా అనుచరులకు సూచనలు చేస్తున్నారా అనే అనుమానం లేకపోలేదు. హుజురాబాద్ లో మళ్ళీ అడుగుపెట్టడం కోసం స్థానిక ఎన్నికలు సరైన సమయం అని ఆయన అనుచరులను నిలబెట్టి అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని సత్తాచాటాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. స్థానికంలో ప్రణవ్ వర్సెస్ వెంకట్ మధ్య హెూరాహెూరి పోరు జరిగే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయోత్సవ సంబరాలలో ఇరు వర్గాల నేతలు హెూరాహెూరీగా నినాదాలు చేసుకుంటూ నిప్పు రాజేశారు. దీంతో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వర్గీయులు పరోక్షంగా బిఆర్ఎస్ నుండి వచ్చిన వ్యక్తి బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి





చేస్తారు కానీ కాంగ్రెస్ గెలుపు కోసం ఎందుకు పనిచేస్తారని అదే బల్మూరి వెంకట్ పార్టీ కోసం పుట్టి పార్టీ కోసమే జీవిస్తున్నారని మండలంలో పార్టీ బ్రతకాలి అంటే స్థానిక ఎన్నికల్లో బల్మూరి వెంకట్ నిలబెట్టే అభ్యర్థులను గెలిపించుకుతీరాలని బహిరంగంగానే చెప్పుకొస్తున్నారు. చూడాలి మరి స్థానిక సమరంలో ఎవరిది పై చేయి అవుతుందో. ఎమ్మెల్సీ వెంకట్ తో సమావేశం అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, కానిపర్తి మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, ఇల్లంతకుంట దేవస్థాన డైరెక్టర్ రిక్కల నారాయణ రెడ్డి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్,కొండ తిరుపతి,దేశరాజు పల్లి గ్రామ అధ్యక్షులు సముద్రాల రమేష్,పాక రాజు,పోతనబోయిన రాజు కుమార్,కొండపాక మనీష్,మాట్ల రాజేష్,కొండ శివరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సోమారపు ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



కొడకండ్ల నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలం రంగాపురం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమారపు ఐలయ్య భార్య విమల మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి బౌతికాదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## - గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నల్లబెల్లి నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ఎన్నికలకు పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని అధిక స్థానాల్లో గెలిచే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల గురించి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి, నాగిరెడ్డి రాజిరెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుర్రపు నరేష్, సింగిరెడ్డి యాదగిరి, భూక్యా మైభూ, మండల కార్యదర్శులు మర్రి నాగరాజు,బూర కృష్ణ,పున్నం కృష్ణ మూర్తి, కోశాధికారి మురికి మనోహర్ గారితో పాటు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# గోడ పత్రిక ఆవిష్కరణ



మహబూబాబాద్ నవంబర్ 18మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ ముదిరాజ్, జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొత్తురు రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాల్ పోస్టర్ ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న జరగనున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం,ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో, ప్రతి మండల కేంద్రంలో, జిల్లా కేంద్రాలలో,జెండా పండుగ,జెండా ఎగురు వేయవలెనని కోరారు. ప్రపంచ మత్స్యకారుల దినత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మారబోయిన రామభద్రం, రొయ్యల నాగేశ్వావు, పిట్టల ధనంజయ, కొప్పు వీరయ్య, గుర్ర వెంకన్, తోట శ్రీనివాస్,లింగాల పిచ్చయ్య, కుక్కల ఐలయ్య, భయ్యా ఉపేందర్, గంగరబోయిన రమేష్, గోనెల వెంకన్న, నీలం సుధాకర్, దుస్సయాకయ్య, బండారు మల్లయ్య, పులుగుజ్జ శ్రీధర్, పసుల సోమయ్య, యాకన్న, లింగయ్య, కృష్ణ, సొసైటీ కార్యదర్శి ఐలయ్య, సూరయ్య పాల్గొన్నారు.

# డిపాజిట్ చేస్తేనే పంచాయితి.!

# మా కడుపెట్ల నిండాలి మరి ?

- గ్రామాలను పట్టిపీడిస్తున్న తెల్లచొక్కాల పెద్దమనుషులు
- పెద్ద మనుషుల ముసుగులో ఎన్నో ఘోరాలు
- తెల్ల చొక్కాలకు పంచాయితీ అడ్డాగా పోలీస్ స్టేషన్ మారిందా ?
- తలలు పట్టుకుంటున్న తెల్ల చొక్కాల బాధితులు




కమలాపూర్ నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : నక్సలైట్ అన్న పదం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని నక్సల్ బరి అనే ఒక చిన్న గ్రామం పేరు మీదుగా వచ్చింది. నక్సల్బారి గ్రామంలో స్థానిక అధికారులు ఒక భూమి సమస్య పై గిరిజనుడి పై జరిగిన దాడి చేయడంతో ప్రారంభం అయింది. గిరిజనుల వ్యతిరేక వర్గమైన భూస్వాముల పై తిరుగుదాడి చేయడం ఎంతో మందిని ప్రభావితం చేసింది. తెలంగాణ పై కూడా ఆ తిరుగుబాటు ఎంతో ప్రభావం చూపింది. అలా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి లక్షల ఎకరాల భూమిని పంచిన వీరనారి చాకలి ఐలమ్మ ను అర్బన్ నక్సలైట్ గా ముద్రవేశారు. కానీ ఆ కాలంలో అన్నలను నమ్ముకుని ప్రజలు గుండె మిద చేయి వేసుకుని హాయిగా నిద్రపోయేవారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా దేశంలో టెక్నాలజీ గణనీయంగా పెరిగి అన్నల ఏరివేత మొదలైంది. అన్నల ఏరివేత తో మళ్ళీ గ్రామాల్లో తెల్ల చొక్కాల పెద్దమనుషుల రాజకీయం తార స్థాయికి చేరింది. అదెక్కడో కాదు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో. ఒకప్పుడు నక్సలైట్ ప్రభావం విపరీతంగా ఉన్న కమలాపూర్ మండలంలో నేడు తెల్ల చొక్కాల పెద్దమనుషుల రాజకీయం బీభత్సం చేస్తుంది. కాలిగా ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు తప్పుడు పత్రాలు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఆ స్థలాన్ని వారి వశం చేసుకుంటున్నారు అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గూడూరు దొరకు సంబంధించిన భూమి పై తెల్ల చొక్కాల పెద్దమనుషులు కన్నేసి ఆ భూమి అనుభవదారుడు అయిన వ్యక్తిని బెదిరించి నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూమి వశం చేసుకున్నారని గతంలో అనేక సార్లు ఆ బాధితుడు అధికారులకు గోడు వెళ్లబోసుకున్నా ఫలితం లేకుండా పోయింది అనే ఆరోపణలు కూడా ఉన్నాయి. తెల్ల చొక్కాల పెద్దమనుషులు ఒక ముఠా గా మారి న్యాయాన్ని అన్యాయం చేస్తూ అన్యాయాన్ని న్యాయం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు అనే బాధితులు ఎవరికి చెప్పుకోవాలో కూడా అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని ప్రజలలో చర్చ జరుగుతుంది. పెద్ద మనుషుల వేషం వేసి కలిసి ఉన్న అన్నదమ్ములను,భార్య భర్తలను ఇంకా అనేక బంధాలను ఫుట్బాల్ లా ఆడుకుంటున్నారనే ఆరోపణలు మెండుగానే ఉన్నాయి. ఒక్క పంచాయితీ దొరికితే చాలు గంటలో ముగిసిపోయే సమస్య అయిన నెలలు గడిచిన ముగియకుండా ఆ వైపు ఈ వైపు పెద్దమనుషులు ఒక్కటై చెరుకు గడలో రసం మొత్తం వచ్చేలా పిప్పిచేసినట్లు బాధితుల నుండి కాసుల కాజేస్తున్నారని రోదిస్తున్నారు. డిపాజిట్ లేనిదే పంచాయితీ చేసేదే లే అంటున్నారట ఆ తెల్ల చొక్కాల పెద్దమనుషులు. అవి సరిపోకుంటే మళ్ళీ పెట్టాల్సిందేనట. తెల్ల చొక్కాల పెద్దమనుషులకి పోలీస్ స్టేషన్ ఒక అడ్డాగా మారిందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. సమస్య వచ్చిందని పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తే పోలీస్ అధికారే పెద్దమనుషులలో మాట్లాడుకోమని చెప్పడం వెనుక రహస్యం ఏంటో అర్థం కావడం లేదని ప్రజలు తలలు బాదుకుంటున్నారంటా. భూ సమస్యలు ఉంటే కోర్టులో చూసుకోవాలని,కుటుంబాల మధ్య వివాదాలు ఉంటే పోలీస్ అధికారి గా ఇరువురిని కూర్చోబెట్టి మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సింది పోయి పెద్ద మనుషులలో మాట్లాడుకొండని చెప్పడం పరోక్షంగా పేద ప్రజలను దోపిడీకి గురిచేయడం అవుతుందంటూ చర్చించుకుంటున్నారట. దాసరి భూమయ్య లాంటి పోలీస్ అధికారి ఇక రాడెమో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. కమలాపూర్ లో ఈ తెల్ల చొక్కాల పెద్ద మనుషుల వ్యవహారం చూస్తున్న గతంలో అన్నల టార్గెట్ అయిన ఓ సీనియర్ రాజకీయ నాయకుడు ఇప్పుడు అన్నలు ఉంటే బాగుండు అంటూ ఓ మీటింగ్ లో తన సన్నిహితులతో చర్చిస్తూ ఆవేదనకు గురైనట్లు తెలుస్తోంది. గతంలో అన్నల నుండి హెచ్చరిక లేక వచ్చిన తరుణంలో సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిన ఆ తరువాత మళ్ళీ పుంజుకుంది తెల్ల చొక్కాల టీం. వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు,ప్రభుత్వ పెద్దలు కమలాపూర్ మండలంలోని తెల్ల చొక్కాల పెద్ద మనుషులపై నిఘా పెంచి పేద ప్రజలను పీడిస్తున్న వారిపై వారికి సహకరిస్తున్న అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# న్యూట్రిషన్ జ్యూస్ ప్యాకెట్ల పంపిణీ

బచ్చన్నపేట నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట లోని మోడల్ స్కూల్ మరియు వాణి హైస్కూల్ విద్యార్థులకు 1250న్యూట్రిషన్ జ్యూస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది మన రాష్ట్రంలో వాస్విక్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు చాలా బాగా చేస్తున్నారని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు కొనియాడారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు వాణి స్కూల్ ఉపాధ్యాయులు వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## రౌడీ షీటర్ల తీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవు

- నర్మెట సిఐ అబ్బయ్య



బచ్చన్నపేట నవంబర్ 18 మేజర్ న్యూస్( సూర్య) : రౌడీ షీటర్ల తీరు మారకుంటే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నర్మెట్ట సిఐ అబ్బయ్య హెచ్చరించారు. బచన్న పేట్ పోలీస్ స్టేషన్ లో ఆయన మంగళవారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ రాబోయే స్టానిక సంస్తల ఎన్నికల సందర్బంగా వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, డి సి పి రాజ మహేంద్ర నాయక్ మరియు ఏ సీ పి పండరి చేతన్ నితిన్ ఐపీస్ పర్యవేక్షణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు తీసుకువచ్చేందుకు ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రౌడీషీటర్ల నేర చరిత్ర, వారి పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను గురించి ఎస్ హెచ్ఓ నీ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండి రౌడీ షీట్ ఉన్న వారు ఎలాంటి కేసులోతల దూర్చరాదని సూచించారు. ఈ కౌన్సిలింగ్ హాజరైన వారి లో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న యాక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడపాల్సి వస్తుందని సి ఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఎస్సై హమీద్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్ర సందర్శనలో నూతన ఎంపీఓలు



భీమదేవరపల్లి, నవంబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): గ్రామాలకు అనుబంధంగా పనిచేస్తున్న అధికారులు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్లు చేయాలని హనుమకొండ పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ సూచించారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో కొత్తగా నియమితులైన ఎంపీఓల గ్రామ సందర్శనను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారంలో ముందుండాలని, ప్రజలతో సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రతి అధికారి గ్రామాల్లో పర్యటించి పంచాయతీ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని స్వయంగా పరిశీలించాలని అన్నారు. తరువాత ఎంపీఓలు గ్రామంలోని పన్ను వసూలు, త్రాగునీటి సంరక్షణ, పంచాయతీ కార్మికుల విధుల నిర్వహణ, పల్లె ప్రకృతి వనం అభివృద్ధి, సిగ్రిగేషన్ షెడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్థానిక అంగన్వాడీ సెంటర్ల స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల డీఎల్పీఓ రవిబాబు, ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, నూతన ఎంపీఓలు మార్గవి, యోగితతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు



మహబూబాబాద్ నవంబర్ 18మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో రిటైర్డ్ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ అంబాల అంబరీష,పుష్పనీల దంపతుల ఏకైక కుమారుడు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంబాల సిద్దార్థ ఎండి,పెడియాట్రిక్, డాక్టర్ శ్రావ్య దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కామ సంజీవ రావు,నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్,ఎల్ ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ కోశాధికారి తీగల రాజేందర్,సీనియర్ జర్నలిస్టు సిరిపంగి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు



బచ్చన్నపేట నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డిసిపి వెస్ట్ జోన్ రాజమహేంద్ర నాయక్ మరియు ఏసీపి పండరి చేతన్ నితిన్ ఐపీఎస్ పర్యవేక్షణలో ఈరోజు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించే కార్యక్రమంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో ఈరోజు బచ్చన్నపేట మండలంలోని కేజీబీవీ స్కూల్లో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్మెట్ట సిఐ అబ్బయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల సొసైటీకి కలిగే హానికర ప్రభావాల పై అవగాహన పెంపొందిస్తూ సమాజ శ్రేయస్సు కొరకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని వాటి నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని యువత ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు విద్యార్థులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని మాదకద్రవ్యాల వినియోగాన్ని బచ్చన్నపేట మండలంలో పూర్తిగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలా కదిలి రావాలన్నారు. మండలంలో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు, కొనుగోలు మరియు అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టామని మారకద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ బచ్చన్నపేట మండలంలో మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ముఖ్యమైందని ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో రూపుమాపేందుకు కంకణ బద్దులు కావాలని కావాలని మాదకద్రవ్యాల సరఫరా, వినియోగాలపై ఫిర్యాదుల నమోదు డి అడిక్షన్ కేంద్రాల సేవల నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 14446 ఏర్పాటు చేయడమైనదని, ఈ నెంబర్కు ఫోన్ చేసి తమ సమస్యలు ఫిర్యాదులు తెలియజేయవచ్చు అని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ సిబ్బంది మరియు బచ్చన్నపేట ఎస్సై హమీద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రిన్సిపల్ కే.ఉమారాణి

- జాతీయ లైబ్రరీ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన



మరిపెడ,నవంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):లైబ్రరీలో లభించే పుస్తకాలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకొని అకాడమిక్ లోనే కాకుండా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో కూడా రాణించవచ్చని ప్రిన్సిపాల్ కె.ఉమారాణి అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల(బాయ్స్)లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో అకాడమిక్ పుస్తకాలు,సైన్స్ అండ్ టెక్నాలజీ,సివిల్స్ మెటీరియల్,కాంపిటీటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్ వంటి వాటిని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి,ఐ క్యు ఏ సి ఎస్.సరిత లైబ్రేరియన్ సిహెచ్ గోపి,నరేందర్,యాకూబ్, ప్రచేతన్,పిడి,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హక్కుల గురించి అవగాహన







ఆత్మకూరు నవంబరు 18 మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు మండలం గుడేప్పాడు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్రైమ్ డిపార్ట్మెంట్ సభ్యులు అయిన ప్రవీణ్ కుమార్ ఐ సి డి పి సీ ఒ, కరుణ ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ ఎస్, ఆత్మకూరు ఎస్. ఐ . సతీష్,సుదర్శన్ ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ ఎస్, శ్రీకాంత్ జిల్లా కోఆర్డినేటర్, విజయ్ ఐ సి పి ఎస్, జిల్లా కో ఆర్డినేటర్,విజయ్ ఐ సి పి ఎస్ మొదలగు వారు సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, చైల్డ్ అబ్యూజ్,హ్యూమన్ ట్రాఫికింగ్,ఆన్లైన్ గేమ్స్ వల్ల జరిగే మోసాలను చాలా క్లుప్తంగా చిన్నపిల్లలకు అర్థమయ్యేలా తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా తప్పు జరుగుతుందని అనిపిస్తే వెంటనే హెల్ప్ లైన్ నంబర్స్ పోలీసు శాఖ 100 కి, సైబర్ క్రైమ్ నంబర్ 1930, ఎమర్జెన్సీ కాల్ 112,ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లకు కాల్ చేయాలని సూచించారు. ఇంకా బ్యాడ్ టచ్,గుడ్ టచ్ ల గురించి వివరించారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో చైల్డ్ లేబర్ 138 మిలియన్ లు, చైల్డ్ మ్యారేజెస్ 169.9 మిలియన్ లు జరుగుతున్నాయి అన్నారు. చైల్డ్ అబ్యూస్ కేసులు 13 మిలియన్ లు ఉన్నట్లుగా సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఎంతో అవగాహన కల్పించారు. ఎన్నో విలువైన సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దామెర అనిత, ఏ టి పి చంద్రకళ మరియు ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు ముల్కనూర్ డెయిరీ స్ఫూర్తి



భీమదేవరపల్లి, నవంబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సహకార రంగం ఆధునిక పోటీకి తగ్గట్లు మారాలని ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం ముల్కనూర్ స్వకృషి మహిళా డెయిరీలో 72వ సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళల ఆర్థిక సాధికారతకు ముల్కనూర్ డెయిరీ స్ఫూర్తి అని, సహకారం కేవలం సంస్థ నిర్వహణ మాత్రమే కాదని, అది జీవిత విధానమని స్పష్టం చేశారు. ప్రపంచ పోటీ రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో టెక్నాలజీ ఆధారిత వ్యవసాయం, పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాలని అన్ని స్థాయిల్లో సూచించారు. "ముల్కనూర్ మహిళా డెయిరీ సభ్యుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రత్యేకతను కొనసాగించాలి. ఖండాంతర గుర్తింపును మళ్లీ సంపాదించేందుకు పాలకవర్గం నుంచి ఉత్పత్తిదారుల వరకు ఆధునిక విధానాలు, మార్కెటింగ్ వ్యూహాలు అనుసరించాలి" అని అన్నారు. పారదర్శకతతో పనిచేస్తేనే ప్రపంచ స్థాయి పోటీలో నిలబడతామని హితవు పలికారు. డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా బలపడడంలో సహకార రంగం ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. జిఎం భాస్కర్ రెడ్డి సహకార వారోత్సవాల ప్రాధాన్యతను వివరించి, సభ్యుల ఐక్యతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



మరిపెడ,నవంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య) : మరిపెడ మున్సిపాలిటీలోని పదో వార్డుకు చెందిన గుగులోతు శ్రీను ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బోడ రమేష్ నాయక్ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం నిత్యాస సరుకులను అందించారు. శ్రీను చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీను కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తానున్నానని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ బాలా నాయక్, గూగులోత్ బిక్కు,నరేష్, చందు,ఇస్లావత్ రమేష్,బోడ కిషన్,బానోత్ సుమన్,భూక్యా హాథిరాం, గుగులోత్ బాలు,శ్రీనివాస్,బోడ సురేష్, బాధవత్ రమేష్ ఉన్నారు

# ఎంజెపిలో నషా ముక్త్ భారత్ అభియాన్

## - అవగాహన కర్త ప్రముఖ జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్






ఆత్మకూరు నవంబరు 18, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ప్రముఖ జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల సందర్భాలో వివిధ మానసిక చర్యలు ఏ విధంగా ఉంటాయో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మొదట డ్రగ్స్ నివారణ అంశంపై విద్యార్థులచే ప్రమాణం చేయించారు. ముఖ్యంగా ఆత్మహత్య నివారణ, మానసిక ఒత్తిడి నిర్వహణ, టెలి మానస్ 14446, లక్ష్య నిర్ధారణ, మానసిక ఆరోగ్య అవగాహన వంటి అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.పరీక్షల సమయంలో విద్యార్థులు పొందే మానసిక ఒత్తిడిని ఎలా అధిగమించాలి అనే విషయాలు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఏ టి పి చంద్రకళ,ఉపాధ్యాయునులు మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - ఎస్ఐ మాలోత్ సురేష్






నర్సింహులపేట నవంబర్18 సూర్య మేజర్ న్యూస్.మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలు దుర్వినియోగ నివారణ,వినియోగం తగ్గించే కార్యక్రమం నిర్వహించి ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై యువత,విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకు అలవాటు పడితే విలువైన జీవితం కోల్పోవాల్సి వస్తుందన్నారు.మన సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలలో మాదకద్రవ్యాల వాడకం ఒకటని అన్నారు.పలు అంశాలపై అవగాహన కల్పించారు.సమాజం కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకన్న, కానిస్టేబుల్ లక్ష్మణ్, తదితరులు పోలీస్ సిబ్బంది యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంగర కానిస్టేబుల్ యాదగిరికి పదోన్నతి




భీమదేవరపల్లి, నవంబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): వంగర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కూన యాదగిరికి పదోన్నతి లభించింది. వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం ఆయనను హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య, యాదగిరిని ఘనంగా సత్కరించారు. గ్రామాల్లో నేర నియంత్రణ, ప్రజలతో సమన్వయం, కీలక కేసుల్లో చూపిన సమయోచిత స్పందనకు గుర్తింపుగానే ఈ పదోన్నతి లభించినట్లు అధికారులు తెలిపారు. మరింత బాధ్యతతో ప్రజలకు సేవ అందించే దిశగా కృషి చేస్తానని యాదగిరి చెప్పారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతిజ్ఞ

## - ప్రముఖ జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్
## - ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.స్పందన







ఆత్మకూరు నవంబరు 18, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలో కేజీవీబీ కళాశాలలో మాదక ద్రవ్యాల గురించి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ తరఫున డాక్టర్ ప్రహసిత్ సైకియాట్రిస్ట్ విద్యార్థులను ఉద్దేశించి గంజాయి ,కోకెన్, సిగరెట్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు, వీటి వల్ల జరిగే నష్టాల గురించి వివరించారన్నారు. అలాగే చెడు వ్యసనాలకు బానిసలు అయినా, వాటి నుండి విముక్తి పొందడానికి 14416 టెలీమానస్ కి కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ వాసవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె .స్పందన,పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ పుష్పలీల, సూపర్వైజర్ సంపత్, రాజ్యలక్ష్మి,ఏ ఎన్ ఎమ్ సీహెచ్. సునీత మరియు ఉపాధ్యాయులు ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకేరు వాగు ఇసుక రవాణా చేస్తున్న ర్యాంపులను పరిశీలించిన మైనింగ్ రెవిన్యూ అధికారులు



నర్సింహులపేట నవంబర్ 18 సూర్యా మేజర్ న్యూస్. ఆకేరు వాగు ఇసుక రవాణా చేస్తున్న ర్యాంపులను పరిశీలించిన మైనింగ్ రెవిన్యూ అధికారులు. మండలంలోని ఆకేరు వాగు నుండి ఇసుక రవాణా చేస్తున్న ర్యాంపులను మైనింగ్, రెవిన్యూ అధికారులు మంగళవారం పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణపై మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం అసిస్టెంట్ జియోలజిస్టు శ్రీనివాస్, అసిస్టెంట్ గ్రౌండ్ వాటర్ అధికారి వంశీ, తహశీల్దార్ రమేశ్ బాబు, ఇరిగేషన్ ఏఈ ర్యాంపులను పరిశీలించారు. వాగులో ఇసుక రవాణకు చేసేందుకు అవకాశం లేదని, ఇసుక రవాణా చేస్తే భూగర్భజలాలు, నీటి లభ్యత లభించే అవకాశాలు లేవని ఈ విషయం జిల్లా కలెక్టరు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అఖిల్ మైనింగ్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేద్దాం

## - దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్



దేవరుప్పుల నవంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. మంగళవారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ఆవరణలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకు అలవాటు పడితే విలువైన జీవితం కోల్పోవాల్సి వస్తుందన్నారు. మన సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలలో మాదకద్రవ్యాల వాడకం ఒకటని అన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. సమాజం కోసం పాటుపడాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పైన అవగాహన సదస్సు






తరిగొప్పుల నవంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : మాదక ద్రవ్యాలు ఉచ్చులో పడి తమ విలువైన బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మండల పరిషత్ అధికారులు సూచించారు అనంతరం వారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే తమ విలువైన బంగారు భవిష్యత్తు అంధకారం అవుతుందని చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావం వల్ల తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని మండల పరిషత్ అధికారులు మంగళవారం రోజున మండలంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థుల చేత అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు నేను మారక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మడం లేదా కొనుగోలు చేయడం అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నాతోపాటు చుట్టూ ఉన్న సమాజం కూడా డ్రగ్స్ రహితంగా ఉండేందుకు భాగస్వామి అవుతానని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల పరిషత్ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త యువ

# వికసిత భారత్ 2కే రన్

- జనగామ జిల్లా విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్ ఆధ్వర్యంలో భారీ 2కే రన్
- మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- శివరాములు, భజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్..




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 18 మేజర్ న్యూస్): విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్ జనగామ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త యువ వికసిత భారత్ అభియాన్' 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, యువకులు, పౌరులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. నెహ్రూపార్క్ నుండి బస్టాండ్ వరకు జాతీయ జెండాలను, మత్తు నిర్మూలన అవగాహన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ధూమపానం, మధ్యపానం, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన చేద్దామంటూ సమాజంలో చైతన్యం తీసుకువచ్చే విధంగా నినాదాలు చేసారు. వందాలాది సంఖ్యలో తరలివచ్చిన యువత బస్టాండ్ కూడలి వద్ద మత్తుకు వ్యతిరేకంగా తమని, తమ కుటుంబాలని, మిత్రులను, బంధువులను, సమాజాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేసారు. భజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశ అస్థిత్వానికి, అభివృద్ధికి యువతే మూలమని, వారే భవిష్యత్తులో దేశాన్ని సమాజాన్ని నడిపించేవారిని, మన దేశాన్ని అణిచివేయాలని విదేశీ సంస్థలు కుట్రపూరితంగా అనేక రూపాల్లో మత్తు పదార్థాలను విచ్చలవిడిగా విక్రయిస్తూ యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నాయని తద్వారా వారి జీవితాన్ని, దేశ భవిష్యత్తును నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఈ కుట్రలను సమర్ధవంతంగా ఎదుర్కొని నషాముక్త భారత్ ని సాధిద్దామని అన్నారు. అందులో భాగంగా నేడు నషాముక్త యువ వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిర్వాహకులు డా. మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ ప్రతీ కళాశాలలు, విద్యాలయాల్లో నషాముక్త భారత్ కార్యక్రమాలు చేపట్టి యువతలో డ్రగ్స్, మత్తుపదార్థాల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం మత్తుపదార్థాల నిషేధం, అక్రమ విక్రయాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంబటి బాలరాజు, జిల్లా సహా కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు, ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి, దేశు రాథోడ్, శ్రీనివాస్, ఇట్టబోయిన రాజు, రాంబాబు, మధు, వేణుగోపాల్, అరుణ్ కుమార్, రాజు, సాయి సుజీత్ తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ





ఆత్మకూరు నవంబరు 18, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిసా హైస్కూల్లో ప్రిన్సిపాల్, టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన కల్పించి ఈ క్రింది ప్రతిజ్ఞ చేయించారు." నేను మాధకద్రవ్యాల పై జరుగుచున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసిన వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" అని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

## హాస్టల్ తనిఖీ చేసిన తహశీల్దార్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 18 మండలంలో హాస్టల్స్ మెనూ ప్రకారం అమలుపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల హాస్టల్ ను మండల తహశీల్దార్ నాగరాజు మంగళవారం తనిఖీ చేశారు.హాస్టల్లో ఉన్న వంటగదిని, వంట సరుకుల,స్టోర్ రూమ్ ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వంట సరుకుల నాణ్యతను, విద్యార్థులు భోజనం చేసే హాలును పరిశీలించి వంట చేసే నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు.నాణ్యతలేని సరుకులను వంటకు ఉపయోగించొద్దని నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను వంట చేసే నిర్వాహకులను ఆయన అడిగి తెలుసుకున్నారు.భోజన సమయంలో విద్యార్థులతో కలిసి తహశీల్దార్ భోజనం చేశారు.అదే విధంగా హాస్టల్ గదులు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, హాస్టల్ వార్డెన్ లాలయ్య,పిడి వాలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి 8 ఏళ్ల 6 నెలల జైలు

భీమదేవరపల్లి, నవంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య):ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడికి ఎనిమిది సంవత్సరాలు ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధించిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన కోల సుమలత ను కొన్ని నెలల క్రితం అదే గ్రామానికి చెందిన గూళ్ల రాజు అనే వ్యక్తి దారుణంగా కొట్టి హతమార్చాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ పూర్తయిన అనంతరం జడ్జి డాక్టర్ కె. పట్టాభి రామారావు మంగళవారం తీర్పు వెలువరించారు. నిందితుడు గూళ్ల రాజును దోషిగా నిర్ధారించి, 8 సంవత్సరాలు 6 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,100 జరిమానా విధించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక దృష్టి

- రోడ్లకి ఇరువైపులా వాహనాలు నిలుపవద్దని సూచన



గోవిందరావుపేట, నవంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య) పొగ మంచు వల్ల జరుగుతున్న ప్రమాదాలపై జిల్లా ఎస్పీ శబరిష్ సూచనల మేరకు పసర పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా గోవిందరావుపేట మండల పరిధిలో రోడ్లకి ఇరువైపులా నిలిపి ఉన్న వాహనాల డ్రైవర్లకు మంగళవారం పసర ఎస్సై అచ్చ కమలాకర్ కౌన్సిలింగ్ నిర్వహించడంతోపాటు నిబంధనలు పాటించని వాహనాలకు ఫైన్ విధిం చడం జరిగింది. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగ మంచు దట్టంగా కమ్ముకొని ఉంటున్న క్రమంలో రోడ్లకు ఇరువైపులా వాహ నాలు నిలపడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలకు అట్టి వాహనాలు కనిపి ంచని పరిస్థితులు ఏర్పడుతాయని, ఈ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున రోడ్లపై వాహనాలు నిలపరాదని పస్రా ఎస్ఐ కమలా కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.